





# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States








సంపుటి : 23 | సంచిక : 268 | ది. 1-1-2025 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# దేశంలోనే 64 లక్షలమందికి పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే

## పల్నాడు జిల్లా యలమందల గ్రామంలో పింఛను పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

- ప్రతి నెలా రూ. 4 వేలు పింఛను ఇచ్చే రాష్ట్రమూ ఒక్క ఏపీనే
- గత విధ్వంస పాలనతో ప్రజల ముఖాల్లో చిరునవ్వు మాయమైంది
- విర్రవీగిన వారికి ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టారు
- నాకు ప్రజలే హైకమాండ్, నేను సమాధానం చెప్పాల్సింది ప్రజలకే
- గోదావరి జలాలను బనకచర్లకు తీసుకెళ్లగలిగితే రాష్ట్ర ముఖ చిత్రం మారిపోతుంది







**నరసరావుపేట,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమని, పేదరికం లేని సమాజమే తన లక్ష్యమని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రజల ముఖాల్లో చిరునవ్వు మాయమైందని, ఇంటి నుంచి బయటకు స్వేచ్ఛగా వచ్చే పరిస్థితులు కూడా లేవని అన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి పర్యటనకు వస్తున్నారంటే చెట్లు కొట్టేసి, పరదాలు కట్టి, జనాన్ని బలవంతంగా తరలించేవారని, తాను అలాంటి సీఎం కాదని, సాదాసీదాగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులు చూసుకోవడమే తన బాధ్యత అని అన్నారు. తనకు హైకమాండ్ అంటూ ఏం లేదని, 5 కోట్ల ప్రజలే తనకు హైకమాండ్ అని ముఖ్యమంత్రి అన్నారు. పల్నాడు జిల్లా నరసరావు పేట నియోజకవర్గం యలమందలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.

**లబ్ధిదారులకు ఇంటికెళ్లి పింఛను అందిజేత-స్వయంగా కాఫీ పెట్టిన ముఖ్యమంత్రి..** లబ్ధిదారులు తలారి శారమ్మ, ఏడుకొండలు ఇంటికి వెళ్లి వారికి ముఖ్యమంత్రి పింఛను అందజేశారు. ఏడుకొండలు ఇంట్లో ముఖ్యమంత్రి స్వయంగా కాఫీ చేశారు. కుటుంబసభ్యులకు ఇచ్చి తానూ తాగారు. అనంతరం వారితో మాట్లాడి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఏడుకొండలు కుమారుడు ఇల్లు కట్టుకునేందుకు రుణంతో పాటు అతనికి స్వయం ఉపాధి కోసం బీసీ కార్పొరేషన్ నుంచి రూ. 5 లక్షల రుణం అందివ్వాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఏడుకొండలు సొంతగా నడుపుతున్న టైర్ల షాపుకు ప్రభుత్వం నుంచి రూ. 60 వేలు ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. మరో లబ్ధిదారు శారమ్మ ఇంటికి వెళ్లిన ముఖ్యమంత్రి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కరోనాలో భర్తను కోల్పోయిన శారమ్మ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. డాక్టర్ చదువుదామనుకుంటున్న శారమ్మ కుమార్తెకు నీట్ కోచింగ్ ఇప్పించాలని, కుమారుడికి ఎస్సీ కార్పొరేషన్ నుంచి రూ. 3 లక్షల రుణం అందించాలని అధికారులను ఆదేశించారు.

**పేదలకు పెన్షన్ ఇచ్చిన ఘనత టీడీపీదే:** పేదరికం లేని సమాజం స్థాపించాలని, కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకొని వృద్ధిలోకి తీసుకురావాలన్న ఎన్టీఆర్ ఆశయాలను అనుగుణంగా ముందుకెళ్తున్నాము. దేశంలో 64 లక్షల మంది పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఒక్క ఏపీనే. అలాగే ప్రతినెలా పేదలకు రూ. 4 వేలు పెన్షన్ ఇస్తున్న రాష్ట్రమూ ఏపీనే. అధికారంలోకి రాగానే ఏప్రిల్ నెల నుంచి పింఛను ఇస్తామన్న హామీ నిలబెట్టుకున్నాము. ఒక రోజు ముందుగా 31వ తేదీనే పింఛను అందిస్తున్నాము.






# ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన కె.విజయానంద్

**అమరావతి,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె.విజయానంద్ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం సాయంత్రం వేదపండితుల ఆశీర్వచనాల మధ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటి వరకూ సిఎస్ గా పని చేసిన నీరబ్ కుమార్ ప్రసాద్ మంగళవారం పదవీ విరమణ చేయగా ఆయన స్థానంలో సిఎస్ గా విజయానంద్ బాధ్యతలు స్వీకరించారు. అత్యంత సమర్ధమైన అధికారిగా పేరు పొంది,1992 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన విజయానంద్ ను ఎపి నూతన సిఎస్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ జిఓఆర్టి సంఖ్య 2209 ద్వారా డిసెంబరు 29న ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఆయన సిఎస్ గా బాధ్యతలు చేపట్టారు. 1992 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన విజయానంద్ 1993లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆదిలాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌గా తన ఉద్యోగ ప్రస్తానాన్ని ప్రారంభించారు.ఆతర్వాత 1996 వరకు



రంపచోడవరం సబ్ కలెక్టర్‌గా పనిచేశారు.1996 నుండి గ్రామీణాభివృద్ధి శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేశారు.1998 నుండి 2007 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రంగారెడ్డి,శ్రీకాకుళం, నల్గొండ జిల్లాలకు జాయింట్ కలెక్టర్‌గా పనిచేశాడు.2007 నుండి 2008 వరకు ప్రణాళిక మరియు కార్యక్రమాల అమలు రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేశారు.2008 నుండి 2009 ఎపి ట్రాన్సుకో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు.అదే విధంగా 2016 నుండి 2019 వరకు ఎపి జెన్కో మేనేజింగ్ డైరెక్టర్‌గా,ఎపి ట్రాన్సుకో సిఎండిగా ద్వంద్వ పాత్రలను నిర్వహించారు. 2019 నుండి 2021 వరకు రాష్ట్రంలోని కీలకమైన ఎన్నికల ప్రక్రియలను పర్యవేక్షిస్తూ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ & ఎక్స్-అఫీషియో ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేశారు.2023 నుండి ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ పని చేస్తున్నారు.అంతేగాక ఇదే సమయంలో ఎపిపిసిసి, ఎపిఎస్పిసిఎల్, ఎన్ఆర్ఇడిక్యాప్, ఎపిఎస్ఇసిఎం ల చైర్మన్ గా కూడా అదనపు బాధ్యతలను కూడా నిర్వహించారు.అంతేగాక 2023-24 సంవత్సరానికి సదరన్ రీజనల్ పవర్ కమిటీ (SRPC) చైర్‌పర్సన్‌గా కూడా విజయానంద్ పనిచేశారు.











# రాష్ట్రంలో త్వరలో లక్ష ఇళ్ళు అప్పగింత

## రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



**ఏలూరు/నూజివీడు/చాట్రాయి,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** రాష్ట్ర వ్యాప్తంగా 63.75 లక్షల మందికి రూ.2,717.31 కోట్లు మేర జనవరి మాసపు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందిస్తున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళవారం చాట్రాయి మండలం సోమవరం, చాట్రాయి గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదేవిధంగా ఏలూరు జిల్లాలో 2,62,228 మందికి రూ.113.01 కోట్లు మేర జనవరి మాసపు పెన్షన్లు అందిస్తున్నామన్నారు.



# పదవీ విరమణ ఉద్యోగులకు ఘన సన్మానం..

● ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్





**సత్తుపల్లి, డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తూ మంగళవారం రోజున పదవి విరమణ చేయుచున్న పిట్ట నారాయణ ( సెక్యూరిటీ గార్డ్ ), సత్యనారాయణ ( సెక్యూరిటీ గార్డ్ ) , ఉద్యోగులను ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ రామా రావు ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలలతో , శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిట్ట నారాయణ , సత్యనారాయణ లు భారత సైనిక దళం ( డిఫెన్స్ ) లో సుమారు 20 సంవత్సరాలు కీలక విభాగాలలో విధులు నిర్వహించి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని సింగరేణిలో గత 16 ఏళ్ల క్రితం సింగరేణి సంస్థలో సెక్యూరిటీ గార్డ్ గా నియామకమై సింగరేణి సంస్థ ఆస్తులను కాపాడుతూ రక్షణ , క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ పురోభివృద్ధికి సహకరించారని వారిని అభినందించారు.సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని యాజమాన్యం అప్పగించిన పనులను తమ శక్తి మేరకు నిజాయితీతో నిబద్ధతతో వారికి అప్పగించిన పనిని రక్షణ , క్రమశిక్షణ పూర్తిచేసే వారిని పదవి విరమణ పొందిన ఉద్యోగులు పిట్టా నారాయణ , సత్యనారాయణ లు అధికారుల , సూపర్వైజర్ల , తోటి ఉద్యోగుల మన్ననలు పొందారన్నారు. వారు విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన సందర్భంగా వారి రిటైర్మెంట్ జీవితం ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి సీనియర్ నాయకులు చెన్నకేశవరావు , బ్రాంచ్ నాయకులు కాసర్ల సమ్మయ్య , ప్రసన్న , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , కనకయ్య నాయకులు తిరుమలరావు , కిషన్ రావు , చాంద్ , మురళి , రషీద్ , బాలకృష్ణ , వెంకటేశ్వర్లు , పొట్టి కిరణ్ , కేతనేని శ్రీనివాస్ , రాము , రమేష్ , మోహన్ , కట్ట కృష్ణ , యాకూబ్ షరీఫ్ రమేష్ , రాజేందర్ , నాగేందర్ ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఐ.ఏ. ఎల్ ఆధ్వర్యంలో కోర్టు కాలమాణ పట్టిక ఆవిష్కరణ



**తిరుపతి,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** ఇం డియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ చిత్తూరు జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో 2025 సంవత్సరం కోర్టు క్యాలెండర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ కార్య నిర్వాహక సభ్యులు వై.భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి వై.షణ్ముగం యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు యోగనంద్, రాష్ట్ర కమిటీ సభ్యులు రమణయ్య, ఉష కిరణ్, వసుమతి మరియు ఇతర న్యాయవాదులు హాజరయ్యారు.

# పేదల నడుమ ఘనంగా నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు..





**కాకినాడ,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదల నడుమ ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ, గౌరవ అధ్యక్షులు చుండు వీర్రాజు చౌదరి, కడప జిల్లా కమ్మ అధ్యక్షులు దొడ్డపునేని చంద్రశేఖర్ నాయుడు, పశ్చిమగోదావరి జిల్లా ఫౌండేషన్ అధ్యక్షులు నామాల ఫణీంద్ర, పిఠాపురం జేసి కాపు నాయకుడు స్వామి తదితరులు పేదల సమక్షంలో కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి మైచర్ల శివ, నెల్లూరు జిల్లా ఫౌండేషన్ పల్లపోతు వెంగళరావు, పశ్చిమగోదావరి జిల్లా ఫౌండేషన్ అధ్యక్షులు నామాల ఫణీంద్ర ఏర్పర్చిన భోజనాలు, 500 దుప్పట్లు పేదలకు పంపిణీ చేశారు.ఈసందర్భంగా మండపాక సుబ్బు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ఒకరోజు ముందుగా సామాజిక పింఛన్లు అందించి ప్రతి ఇంటిలో నూతన సంవత్సర వేడుకలకు అంకురార్పణ చేశారన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పరిచిన అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజ్ 950 రోజుల నుంచి 1000 రోజులకు చేరువ అవుతోందన్నారు.అలాగే ధర్మ కథానాయకుడిగా డ్రింకర్ సాయి చిత్రం విజయవంతంగా ప్రదర్శింపబడుతోందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. దొడ్డపనేని చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా సుబ్బు చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయ మన్నారు. అదే విధంగా డ్రింకర్ సాయి సినిమా విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నామాల ఫణీంద్రను అభినందించారు. ఈ కార్యక్రమంలో అడపా జగదీష్,కె.శేఖర్, ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కర్రీ వీరబాబు మండపాక వీర వెంకట సత్యనారాయణ మండపాక శ్రీను వెంకటేష్ సతీష్ ఫౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు భారీ ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

# చంద్రవంశ క్షత్రియ రాజుల క్యాలెండర్ ఆవిష్కరణ



**తెనాలి,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** తెనాలి చంద్రవంశ క్షత్రియ రాజుల 13 వ వార్షికోత్సవ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం తోట గోపాల కృష్ణ కళ్యాణ మండపంలో జరిగింది. టీటీడీ పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్న సభలో ప్రముఖ న్యాయవాది తాడిబోయిన శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాస్, తెనాలి మున్సిపల్ చైర్మన్ తాడిబోయిన రాధికా రమేష్, ప్రముఖ హృద్రోగ నిపుణులు తాడిబోయిన అవినాష్, విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పసాని రామకృష్ణ, అఖిల భారత యాదవ మహాసభ నాయకులు మందల సూర్యనారాయణ మరియు తుపాకుల రామకృష్ణ, తాడిబోయిన బ్రహ్మేశ్వరరావు, తాడిబోయిన లక్ష్మీనారాయణ,ఆరాధ్యుల వర్మ తదితరులు పెద్ద సంఖ్యలో యాదవ నాయకులు సంఘీయులు పాల్గొన్నారు...



విజయవాడ “విద్యుత్ సౌధ”లో ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్కో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గా పదవీవిరమణ చేసిన డొక్కు సుబ్బారావు సన్మాన సభలో పాల్గొని అభినందిస్తున్న అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, ఏపీ బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పసాని రామకృష్ణ, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ శ్రీరాములు, అసిస్టెంట్ ఇంజనీర్ ఉల్లాస రామకృష్ణ, శ్రీ హరి తదితరులు పాల్గొన్న చిత్రం

–విజయవాడ,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :

# చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపిన అబ్కారీ శాఖ

● ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ





**విజయవాడ, డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలను ముమ్మరం చేసిన ఫలితంగా విభిన్న చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయగలిగామని ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ తెలిపారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ (ఎన్‌డిపిఎల్), నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డిపిఎస్)పై ఎన్ ఫోర్స్ మెంట్ విభాగం చేపట్టిన దాడులు మంచి ఫలితాలను ఇచ్చాయన్నారు. గణాంకాల ప్రకారం, 2024 జనవరి 1 నుండి డిసెంబర్ 31 వరకు ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ 14,539 ఐడి మద్యం, బెల్లం కేసులను గుర్తించిందన్నారు. 6,157 మందిని అరెస్టు చేయటమే కాక, 1,68,185 లీటర్ల ఐడి మద్యం, 381 వాహనాలు సీజ్ చేసామన్నారు. 61, 09, 472 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసామన్నారు. ఎన్‌డిపిఎల్ మద్యంకు సంబంధించి 8,681 , ఎన్‌డిపిఎస్ పరంగా 149 కేసులు నమోదు చేసి, 362 మంది నిందితులను అరెస్టు చేశామని రాహుల్ దేవ్ శర్మ తెలిపారు. 4,983 కిలోల గంజాయి, 11.3 కిలోల ఓపియం గసగసాలు, 48 వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. అక్రమ కల్లు వ్యాపారం నియంత్రణలో భాగంగా 266 కేసులు నమోదు చేసి 58 మందిని అరెస్టు చేసామని, 94 లీటర్ల కల్తీ కల్లును స్వాధీనం చేసుకున్నామని స్పష్టం చేసారు. నూతన సంవత్సరం ఆగమన శుభవేళ ప్రొహిబిషన్, ఎక్సైజ్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ మాట్లాడుతూ అబ్కారీ శాఖ చేపట్టిన ప్రయత్నాలు గణనీయమైన ఫలితాలను ఇచ్చాయన్నారు. అక్రమ మద్యం, ఇతర నిషేధిత పదార్థాల అమ్మకాలు, పంపిణీని నిరోధించడానికి భవిష్యత్తులో సైతం అవిశ్రాంతంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడానికి, అబ్కారీ శాఖ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసామని, ఎక్సైజ్ సంబంధిత నేరాల గురించి ఫిర్యాదులను స్వీకరించడానికి టోల్-ఫ్రీ నంబర్ (14405) అందుబాటులో ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను మద్య రహిత రాష్ట్రంగా మార్చేందుకు నవోదయం 2.0 పేరిట ప్రత్యేక కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు.

**నూతన సంవత్సర వేడుకల కోసం నేడు వ్యాపార గంటల పొడిగింపు**

నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో 2025 జనవరి 1వ తేదీన కూడా మద్యం దుకాణాలు, బార్‌ల పని వేళలను పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతిని మంజూరు చేసింది. అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. అర్ధరాత్రి 12 గంటల వరకు మద్యం దుకాణాల వారు విక్రయాలు జరుపుకునేందుకు ఉత్తర్వులు జారీ చేసారు. సాధారణ బార్ లతో పాటు ఎపి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే బార్ లు, ఇన్-హౌస్ , ఈవెంట్ పర్మిట్ లైసెన్స్‌లు కలిగిన వారు రాత్రి ఒంటిగంట వరకు మద్యం సరఫరా చేయవచ్చు. అయితే నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం, ఐడీ మద్యం అమ్మకాలు అమ్మకాలపై గట్టి నిఘా ఉంటుందని మీనా స్పష్టం చేసారు.

# ఎస్సీ,ఎస్టీ వర్గాలపై అరాచకాలు , అకృత్యాల కేసుల్లో సత్వరం న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలి



**కాకినాడ,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** ఎస్సీ,ఎస్టీ వర్గాలపై అరాచకాలు,అకృత్యాల కేసులలో బాధితులకు సత్వర పరిహారం, న్యాయం అందేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు షణ్మోహన్ సగిలి పోలీసు,రెవెన్యూ అధికారులను కోరారు. కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో ఎస్సీ,ఎస్టీల హక్కుల పరిరక్షణ, దాడులు,దుష్కృత్యాల నిరోధ చట్టం అమలుపై ఏర్పాటైన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టరు షణ్మోహన్ సగిలి,జిల్లా పోలీసు సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్ సంయుక్తంగా నిర్వహించారు. సమావేశంలో గడచిన మూడు సంవత్సరాలలో నమోదైన అట్రాసిటీ కేసులు,వాటి ఇన్వెస్టిగేషన్ పురోగతి, బాధితులకు ఆర్థిక సహాయం పంపిణీ తదితర అంశాలను సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 53 అట్రాసిటీ కేసులు విచారణలో ఉండగా,కాకినాడ డివిజన్ పరిధిలో 26, పెద్దాపు డివిజన్ పరిధిలో 27 ఉన్నాయన్నారు. వీటిలో కుల ధృవీకరణ పత్రం,లీగల్ ఓపీనియన్,నిందితుల అరెస్టు,కోర్టు కోరిన వివణలు,స్టే ఆర్డర్లు వంటి అంశాలలో పెండింగ్ ఉన్న అంశాలపై పోలీసు రెవెన్యూ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టి కేసులన్నిటిపై జనవరి 10నాటికి విచారణ పూర్తయ్యేలా చూడాలని ఆయన ఆదేశించారు.నూతన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ ఏర్పాటైయ్యేలోపు పెండింగ్ కేసులన్నిని పరిష్కరించేందుకు కృషిచేయాలని కోరారు. జిల్లాలో మొత్తం 186 అట్రాసిటీ కేసులలో బాధితులకు రిలీఫ్ చెల్లించాల్సి ఉండగా 128 కేసుల బాధితులకు ఈ సహాయం అందించడం జరిగిందని, మిగిలి 29 కేసులకు కూడా సత్వర పరిహారం అందేట్లు తహశీల్దారులు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అలాగే జిల్లా అధికారులందరూ తమ తమ శాఖలకు సంబంధించి ఎస్సీ ఉపకుల వర్గీకరణపై ఏర్పాటైన ఏక సభ్య కమీషన్ ఇటీవల జిల్లాలో పర్యటించిన సందర్భంగా కోరిన ఉపకులాల వారీ సమాచారంపై నివేదికలను వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, డిఆర్ఓ జె.వెంకట్రావు, సాంఘిక సంక్షేమ శాఖ జెడి జి.శ్రీనివాసరావు, కాకినాడ ఆర్డిఓ ఎస్.మల్లిబాబు, పెద్దాపురం ఆర్డిఓ కె.శ్రీరమణి,పెద్దాపురం డిఎస్పి శ్రీహరిరాజు, ఎపిపి జి.విజయ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సామాజిక పింఛన్లు పంపిణీ చేసిన బూరగడ్డ




**పెడన,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** సూపర్ సిక్స్ పథకాల అమలుకు కూటమి ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేద వ్యాస్ అన్నారు. పెడన నియోజకవర్గం గూడూరు మండలం మల్లవోలు గ్రామం లో మంగళ వారం అయన సతీమణి లక్ష్మీ తో కలసి సామజిక పింఛన్ లను పంపిణీ చేసారు అన్నమాట ప్రకారం పింఛన్ సొమ్మును పెంచి సకాలంలో ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు దక్కుతుందన్నారు త్వరలోనే మహిళలకు ఉచితంగా ఆర్ టీ సి బస్సు ప్రయాణం పథకం అమలు చేయబోతున్నామని వ్యాస్ చెప్పారు ఈ కార్యక్రమంలో మల్లవోలు గ్రామం టిడిపి పార్టీ ప్రెసిడెంట్ కూనపురెడ్డి పాండురంగరావు మల్లవోలు మాజీ సర్పంచ్ ప్రత్తిపాటి శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ కూనపురెడ్డి పెద్దిరాజులు ప్రత్తిపాటి రెడ్డియ్య మెట్ల నాగార్జున తుమ్మల హనుమంతరావు ముద్దినేని వెంకటేశ్వరరావు (కొండ) పడవల మోహన్ త్రినాధ్ తుమ్మల ప్రసన్న మల్లవోలు కూటమి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పచ్చదనం పరిశుభ్రతకు పట్టం

● విసన్నపేట గ్రామ సర్పంచ్ సాగుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు



**విస్సన్నపేట,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో గ్రామపంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గ్రామ సర్పంచ్ సాగుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ (వార్డ్ మెంబర్) దంపతులు ఎంపీడీవో చిన్న రాట్నాలు, గ్రామ ఉపసర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి ,పట్టణ వైసిపి అధ్యక్షులు ఎన్ వి కుటుంబరావు, ఈవో హరికృష్ణ, టిడిపి నాయకులు ఏడవ వార్డు మెంబర్ అనుమోలు శివ బాజీ, బాండ్స్ బాజీ, వార్డ్ మెంబర్ కూతాడి రాణి, నక్క త్రివేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన సంవత్సర సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ పచ్చదనం పరిశుభ్రతకు పట్టం కట్టే లక్ష్యంగా మొక్కలు నాటటం జరిగింది.




గుడివాడ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యురాలైన ఉమాదేవి తల్లిగారైనా అట్లూరు సుజాతగారి జ్ఞాపకార్థం.. మంగళవారం అన్నా క్యాంటీన్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మానవతా సభ్యులు సంస్థ ఉపాధ్యక్షులు దండమూడి సీతారామస్వామి, కార్యవర్గ సభ్యులు బచ్చురాధాకృష్ణ, చలువాది మోహన్ రావు, కోన రామారావు, మెరుగు మాల బ్రహ్మయ్య తదితరులు అలాగే పోతారు లంక వీరలక్ష్మి మరియు ఉమాదేవి కుటుంబ సభ్యులు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

–గుడివాడ,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :

# పాఠశాల అభివృద్ధికి సమాజ భాగస్వామ్యం అవసరం - సి ఎమ్ ఒ రమేష్





**పెడన ,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** పాఠశాల అభివృద్ధి జరగాలంటే మనం అనుకున్న ఫలితాలు సాధించాలంటే సమాజ భాగస్వామ్యం చాలా అవసరమని సమగ్ర శిక్ష కృష్ణాజిల్లా కమ్యూ నిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ టి.రమేష్ అన్నారు. పెడన మండలంలోని స్థానిక బంగ్లా స్కూల్ వద్ద గల మండల విద్యా వనరుల కేంద్రంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులకు మరియు ఒక్కొక్క పాఠశాల నుండి ఒక్కొక్క స్కూల్ కమిటీ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులకు మంగళ వారం ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన సీయంవో టి.రమేష్ మాట్లాడుతూ ప్రస్తుత విద్యాశాఖలో బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించడం విద్యా సదుపాయాలు కల్పించడం మనబడి-మన భవిష్యత్తు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన టాయిలెట్ నిర్వహణ నిధులు బాధ్యతలు తదితర కార్యక్రమాల అమలు తీరుపై పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు యొక్క భాగ్యస్వామ్యం తప్పనిసరి అని ఆయన అన్నారు. పాఠశాల ప్రగతికి విద్యా హక్కు చట్టం అమలకు బాలల హక్కుల పరిరక్షణకు ఏర్పాటు చేయబడిన చట్టబద్ధత కలిగిన వ్యవస్థ ఈ పాఠశాల యాజమాన్య కమిటీ అని తల్లిదండ్రులకు తెలిపారు. బడి బయట విద్యార్థులు తగ్గాలన్న పాఠశాలలోని అన్ని పథకాలు సకాలంలో అందాలన్న పాఠశాల యాజమాన్య కమిటీలు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.యం .ఈ.ఓ -2 వై.వి.హరనాథ్ మాట్లాడుతూ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ పాఠశాల పనితీరును పరివేక్షించడం, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక తయారు చేయడం అలాగే ప్రణాళికలోని పనులు సక్రమంగా అమలు అయ్యేటట్లు చూడటం, నిధుల వినియోగం పర్యవేక్షణ వంటి విధులు నిర్వహించడానికి కమిటీలు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. స్టేట్ రిసోర్సు పర్సన్ ఆర్.సత్యనారా యణ పాఠశాల యాజమాన్య కమిటీ విధులు - బాధ్యతలు గురించి చక్కగా వివరించి చెప్పారు. ఇందులో భాగంగా స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ విద్యాలయ పాఠశాల పర్యావరణ పరిరక్షణ పాఠశాల సంబంధిత లింగ వివక్షత తదితర అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తల్లిదండ్రులకు తెలిపారు. ఏ.ఆర్. అస్లాం సురేష్ పి.సురేష్ కుమార్ లు రిసోర్స్ పర్సన్లు గా వ్యవహరించిన ఈ శిక్షణ కార్యక్రమానికి తల్లిదండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పురోభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం - ఎమ్మెల్యే కాగిత




**కృత్తివెన్ను,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండల పరిధిలో గల కృత్తివెన్ను మరియు సీతనపల్లి పంచాయతీలలో మంగళవారం నాడు ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు పెన్షన్ దారులకు పెన్షన్ ను అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానాలలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు మరియు ఒంటరి మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు అందచేస్తున్నామని తెలియజేశారు. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్ర అభివృద్ధి అధోగతి పాలైందని తెలిపారు ప్రతి ఒక్క హామీని దశలవారీగా ఈ ఉమ్మడి ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని రాష్ట్ర సుస్థిర అభివృద్ధి ఉమ్మడి ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని తెలిపారు కార్యక్రమంలో భాగంగా పెడన నియోజకవర్గం పరిశీలకులు యస్ ఏడుకొండలు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన వ్యవస్థలను ప్రస్తుత ఉమ్మడి ప్రభుత్వం గాడిన పెడుతుందని తెలిపారు. పేదల పక్షాన నిలబడి పేదలకు న్యాయం చేసే ప్రభుత్వం ఉమ్మడి ప్రభుత్వమని కృత్తివెన్ను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసిరావు మండల ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య బీసీ వైస్ చైర్మన్ బొర్రా ఏడుకొండలు కొమాళ్లపూడి నీటి సంఘం అధ్యక్షుడు కే శ్రీనివాసరావు తదితరులు ముక్తకంఠంతో తెలిపారు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో చేకూరి వెంకట్రావు కూనసాని చిన్న నడకుదుటి ఆంజనేయులు బస్వాని బంగార్రాజు తిరుమాని ఏసు మరియు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# చల్లపల్లి కార్యదర్శికి కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ సత్కారం..



**చల్లపల్లి: అవనిగడ్డ,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** ప్రముఖ కూచిపూడి నాట్య కళాకారులు డాక్టర్ వేదాంతం వెంకట నాగ చలపతిరావు స్థాపించిన కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఇటీవల కూచిపూడిలో నిర్వహించిన నాట్యోత్సవాల విజయవంతానికి సహకారం అందించిన చల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పేర్ని మాధవేంద్ర రావును సోసైటీ ప్రతినిధులు ఘనంగా సత్కరించి మెమెంటో బహుకరించారు.మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ ప్రతినిధులు జ్యోస్యుల పవన్ కుమార్,వెంపటి సత్యప్రసాద్, మహంకాళి ఫణి కుమార్ లు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే




**జి.కొండూరు,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** పి ఆర్ టి యు, ఎన్టీఆర్ జిల్లా శాఖ, నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు ఆవిష్కరించారు.గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో మంగళవారం పి ఆర్ టి యు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోలా రాఘవ రాజు, ఇబ్రహీంపట్నం మండల ప్రధాన కార్యదర్శి షేక్ భాజాని తదితరులు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం నూతన సంవత్సరమునకు సంబంధించిన డైరీ, అనుబంధముగా వున్న జీవో బుక్, వాల్ క్యాలెండర్, స్టిక్కర్ క్యాలెండర్ లను ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు చే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోలా రాఘవ రాజు ఉపాధ్యాయ ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. డి ఎ బకాయిలతోపాటు సరెండర్ లీవ్, పిఎఫ్ తదితర ఆర్థిక బకాయిల గురించి వివరించారు.

# థీమ్ పార్క్ లను అద్భుతంగా తీర్చిదిద్దుతాం.

● జోనల్ మేనేజర్ కే ఉపేందర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 31 (వార్తాప్రభ):**ఐటీ పరిశ్రమలు అధికంగా ఉన్న శేరిలింగంపల్లి జోన్‌లో మాల్స్?? హాల్స్??కు ప్రత్యామ్నాయంగా ఆహ్లాదాన్ని అందించేలా పార్కులను తీర్చిదిద్దుతున్నట్లు శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు.ఇప్పటికే థీమ్ పార్కులను అధ్భుతంగా తీర్చిదిద్దినట్లు స్పష్టం చేసారు.జోన్ పరిధిలో జడ్‌సీ మంగళవారం పర్యటించారు.ఈ సందర్భంగా మాదాపూర్‌లోని కావూరి హిల్స్?? పార్కును అధికారులతో కలిసి సందర్శించారు.అనంతరం జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ అధ్భుతమైన థీమ్‌లతో రూపొందించిన పార్కులు జోన్‌కే ప్రత్యేకంగా నిలుస్తున్నాయని, వాటి స్ఫూర్తితోనే కాలనీలలోని పార్కులను పూర్తి స్థాయిలో సుందరీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. వాకింగ్ ట్రాక్,చిన్నారులకు ఆట పరికరాలు,పచ్చదనం,ప్రహరీ గోడలపై అందమైన,వ్యాయామానికి స్ఫూర్తినిచ్చే చిత్రాల పేయింటింగ్ చేపడుతున్నామన్నారు. కాలనీలలోని ప్రతి పార్కును సుందరంగా తీర్చిదిద్దటం ద్వారా ఉదయం సాయంత్రం వేళలో కాలనీ వాసులు ఆహ్లాదం కోసం సేద దీరేలా అందుబాటులోకి తీసుకువస్తామని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి తెలిపారు.కావూరి హిల్స్?? పార్కులో మరమ్మతు పనులను వేగం పెంచాలని,కాలనీలో ఎస్బీఐ బ్యాంకు సమీపంలో అదనంగా పార్కు అభివృద్ధి కోసం అంచనాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.ఇప్పుడున్న వాటికి తోడు అదనంగా ఏర్పాటుకు అవకాశం ఉన్న చోట తప్పకుండా వాటిని తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.కాలనీ సంఘాలు సైతం పార్కుల పరిశుభ్రతపై దృష్టి కేంద్రీకరించాలని,పరిసరాలు దుర్వినియోగం కాకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో డీసీ మోహన్‌రెడ్డి,ఈఈ కేవీఎస్ఎన్ రాజు,నాగిరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దళ వాయి సుబ్బరామయ్య హైస్కూల్లో వైభవంగా “గణితోత్సవం- గణితోత్సాహం- 2024” కార్యక్రమం





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గణితోత్సవం ,గణితోత్సాహం పేరుతో మంగళ వారం విద్యాధరపురం దళవాయి సుబ్బరామయ్య నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో అత్యంత ఘనం గా గణిత ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమాలకు పాఠశాల వేదికగా గణిత ముగ్గులు, గణిత పాటలు, గణిత ప్రాజెక్టులు, గణిత చార్ట్స్, గణిత సందేశాలు, గణిత శాస్త్రవేత్తల చిత్రపటాలు అంశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేకఅతిథిగా విచ్చేసిన కేబీఎన్ కళాశాల గణిత విభాగాధిపతి శ్రీమతి కల్మా సందేశం ఇస్తూ గణితం లేనిదే ఏ శాస్త్రం ముందుకు సాగదని, విద్యార్థులందరూ గణితంలో ఆసక్తిని పెంచుకొని గణితంతో ఆడుకునే విధంగా గణితాన్ని నేర్చుకోవాలని సూచించారు. ప్రతిరోజు మనం నిద్రలేచినది మొదలు నిద్రించే వరకు ప్రతి అంశం గణితంతో ముడిపడి ఉంటుంది. అన్ని శాస్త్రాలు అన్ని కళలు అన్ని భాషలు గణితంతో అనుసంధానమై ఉంటాయి. దీనిని బట్టి విద్యార్థులందరూ గణితం యొక్క ప్రాముఖ్యతను గుర్తించాలన్నారు. ప్రపంచానికి మన గణిత శాస్త్రవేత్తలు అపూర్వమైన విజ్ఞానాన్ని అందించారు. ఆర్యభట్ట, భాస్కరాచార్య మొదలు అనేకమంది, శ్రీనివాస రామానుజన్, లక్కోజు సంజీవరాయ శర్మ, శకుంతల దేవి ఇలా ఎందరో ప్రపంచ మేధావులనే ఆశ్చర్యపరిచే విధంగా గణితంలో తమ ప్రతిభను కనబరిచారని వివరించారు. అతి చిన్న వయసులోనే అనారోగ్యంతో మరణించిన శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవాన్ని మనం జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నాం. శ్రీనివాస రామానుజన్ పరిష్కరించి, పరిష్కరించాలనుకున్న అనేక సమస్యలు నేటికీ సమస్యలుగానే ఉన్నాయి. ఆయన అమోఘమైన తెలివితేటలు మనందరం తెలుసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. గణితంలో ఈ పాఠశాల ప్రత్యేకంగా ఎన్ని రకాల పోటీలను మరియు ముఖ్యంగా ప్రతి విద్యార్థి పుస్తకంపై ఒక గణిత శాస్త్రవేత్త చిత్రపటాన్ని అతికించేలా విద్యార్థులను శిక్షణ ఇచ్చినందుకు పాఠశాల గణిత సిబ్బందిని ఆవిడ ప్రత్యేకంగా అభినందించారు. ముగ్గులను కూడా గణిత ప్రాధాన్యంతో విద్యార్థులు తమ ప్రావీణ్యాన్ని ప్రదర్శించినందుకు ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారు. కేబీఎన్ కళాశాల తరఫున ఈ పాఠశాలకు గణిత బోధన సామాగ్రిని కిట్ రూపంలో అందించారు. సుమారు 20వేల రూపాయలపైగా విలువైన ఈ కిట్ ను ఉచితంగా అందిస్తూ గణితంలో గణిత బోధనలో ఈ కిట్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాతంగి కోటయ్య మాట్లాడుతూ గణితం ఒక సబ్జెక్టు కాదు అది ఒక భాష, అంతకన్నా ఒక జీవన విధానం.. ప్రతి అంశంతో ముడిపడి ఉన్నటువంటి గణితం మనకు ఎంతో ముఖ్యం అలాంటి గణితం యొక్క విశిష్టతను విద్యార్థులు చిన్ననాటి నుండి గుర్తించి గణితంలో ప్రతిభ సాధించాలన్నారు. శ్రీనివాస రామానుజన్, ఇతర గణిత శాస్త్రవేత్తల చిత్రపటాలకు పూలమాలలతో నివాళులర్పించారు. ఉదయం నుండి పాఠశాలలో జరిగిన గణిత పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ మ్యాథమెటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ధృవపత్రాలను అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డి.వి మురళీ ప్రసాద్, జ్యోతిర్మయి, సిహెచ్ వి ఎస్ వి ప్రసాద్, విజయ.. లక్ష్మి, శారద, అన్నపూర్ణ, వసంత లక్ష్మి తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాలలో గణిత చార్ట్స్, గణిత మోడల్స్ ప్రదర్శించారు. కార్యక్రమంలో గణిత సంబంధ పాటలను, సందేశాలను విద్యార్థులు ప్రదర్శించారు. పాఠశాల అంతా గణిత సందేశాలతో అలంకరించారు.

# ఉత్తమ వైద్య సేవలకై శక్తి మేర పని చేస్తున్నాం!!

● సౌకర్యాలు, సదుపాయాలు మెరుగు పరుస్తున్నాం ● నిత్యం 16 వందల ఓ.పి. సేవలు అందిస్తున్నాం ● ప్రతి రోగికి జబ్బు నయం అయ్యే విధంగా సమిష్టి కృషితో ముందుకు వెళుతున్నాము ● అభిప్రాయ సేకరణ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడి ● గోదావరిఖని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్





**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 31 (వార్తాప్రభ ప్రతినిధి)**ఉత్తమ వైద్య సేవలకై శక్తి మేర పని చేస్తున్నాం అని తెలిపారు గోదావరిఖని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రి కార్యాలయంలో అభిప్రాయ సేకరణ మీడియా సమావేశం ఏర్పాటుచేసి వివరాలు వెల్లడించారు సూపరింటెండెంట్. సమావేశంలో వివిధ విభాగాల హెచ్.ఓ.డి. లు సైతం తమ విధులను, వైద్య సేవలను క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ..... వైద్య సౌకర్యాలు, సదుపాయాలు మెరుగు పరుస్తున్నాం అని తెలిపారు. నిత్యం సుమారు 1600 పైచిలుకు ఔట్ పేషంట్లకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోగికి జబ్బు నయం అయ్యే విధంగా సమిష్టి కృషితో ముందుకు వెళుతున్నాము అని అన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో శుభ్రత విషయంలో సూపర్వైజర్ల ద్వారా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. అన్ని రకాల మెడికల్ ల్యాబ్ టెస్టులు చేస్తున్నామన్నారు. రాబోవు సంవత్సరంలో మరింత నూతన ఉత్సాహంతో సేవలు విస్తరించడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉన్నారని హామీ ఇచ్చారు. మీడియా సమావేశంలో డాక్టర్ అరుణ, డాక్టర్ నరేందర్, డాక్టర్ లక్ష్మీనరసయ్య, డాక్టర్ భాను, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ వేణుమాధవ్, డాక్టర్ అనంతబాబు, డాక్టర్ రాజు, డాక్టర్ హర్షిని, డాక్టర్ శిరీష, డాక్టర్ సుమలత, డాక్టర్ అనిల్ పాల్గొన్నారు.

# లయన్స్‌చే అనురాగ్ నందు 40 మంది మానసిక దివ్యాంగులకు “కిట్స్” అందచేత.








**కాప్రా,డిసెంబర్ 31 (వార్తాప్రభ ప్రతినిధి)** ఎల్లారెడ్డిగూడ నందు కల “అనురాగ్” మానసిక దివ్యాంగుల పాఠశాల యందు 19.12.2024 న నోవాటెల్, హైదరాబాద్ నందు ఇంటర్నేషనల్ లయన్స్ ఆధ్వర్యములో నిర్వహించిన 52 వ ఇసామి ఫోరమ్ సమావేశములో, లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ 320-ఏ లయన్ డా. కోటేశ్వర రావు ఆధ్వర్యంలో అందించిన కిట్స్ ను పిల్లలకి అందించేసే కార్యక్రమమును నేడు ఉదయం 11. గం. లకి ప్రారంభించారు ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథి గా లయన్ మోహన్ ప్రభాకరన్ నాయర్, లయన్స్ ఇంటర్నేషనల్ ఏం.డి.- 320, మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ 2020 -2021, పాల్గొని జ్యోతి ప్రజ్వలింప చేసి కార్యక్రమమును ప్రారంభించారు. ముందుగా అనురాగ్ ప్రత్యేక పాఠశాల గురించి రమ టీచర్ వివరించారు. డా. రామ్ మాట్లాడుతూ ముందుగా డిస్ట్రిక్ట్ గవర్నర్ 320-ఏ లయన్ డా. కోటేశ్వర రావు కి ధన్యవాదములు తెలిపారు. మరియు లయన్ మోహన్ ప్రభాకరన్ అనురాగ్ తో పరిచయము సుమారు 26 సం. నుండి వున్నదని తెలిపారు. ఈ కార్యక్రమమునకి అనురాగ్ సేవలను గుర్తించి తన విలువైన సమయమును కేటాయించి ప్రోత్సాహమును అందించి నందులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమములో డా.పి.కె.వినోద్ కుమార్ పాల్గొన్నారు. తరువాత పిల్లలకి లయన్స్ అందించిన 40 కిట్స్ ను అందించారు. ఈ సందర్భముగా లయన్ మోహన్ ప్రభాకరన్ నాయర్ మరియు డా.పి.కె.వినోద్ కుమార్, లయన్స్ ఇంటర్నేషనల్ 320 బి లను డా. రామ్ శాలువా మరియు జ్ఞాపిక తో సన్మానించారు.

# కుత్బుల్లాపూర్ “సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్” కాలమానిని ఆవిష్కరించిన ఎమ్మెల్యే




**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 31 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ లోని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మంగళవారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన సంవత్సర 2025 కాలమాని (క్యాలెండర్) ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వారి స్వప్రయోజనాల కోసం కాకుండా స్థానికంగా ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడూ ముందుంటారని అన్నారు. గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ గ్రామంలో అనేక నిధులు వెచ్చించి అభివృద్ధి పరచామని, ఇంకా ఏమైనా సమస్యలు మిగిలి ఉంటే పరిష్కరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్ భరత్ సింహా రెడ్డి, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సలహాదారులు జి. బలవంత్ రెడ్డి, అధ్యక్షులు ఎస్.నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి ఆర్. మురళి గౌడ్, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ ఎన్. లింగం గౌడ్, ఉపాధ్యక్షులు ఎన్. నాగేష్, జి.నరహరి గౌడ్, రామన్ దురసి స్వామి, సంయుక్త కార్యదర్శి జి. సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కె. లక్ష్మణ్ చారి, ఎస్. వీరారెడ్డి, బి. బిక్షపతి, సభ్యులు సిహెచ్.రమేష్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ చౌదరి, నాయకులు కుంట సిద్ధిరాములు, కుంట వేణు ముదిరాజ్, నార్ల కంటి శ్యామ్, ఆటో బలరాం, చిన్న, నార్లకంటి కుమార్, కాలే నాగేష్, కాలే గణేష్, నారాయణ, మహిళా నాయకురాలు అరుణా రెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం నూతన క్యాలెండర్ ను అందజేసిన అధ్యక్ష సలహాదారులు





**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 31 )వార్తాప్రభ)** : శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను సంఘ అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్ ముఖ్య సలహాదారుడు సీనియర్ రిపోర్టర్ సర్వేపల్లి రమేష్ కుమార్ లు మంగళవారం సూరారం సిఐ భరత్ కుమార్, ఎస్సై వెంకటేశ్వర్లు, జీడిమెట్ ట్రాఫిక్ సిఐ శ్రీనివాసులకు అందజేశారు. ఈ సందర్భంగా సిఐలు మాట్లాడుతూ క్యాలండర్లో తిధివార నక్షత్రాలతో పాటు సామాన్యులకు అవసరమైన ముఖ్య సమాచారాన్ని కూడా పొందపరచడం మదావాహమని అన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ ముఖ్య సలహాదారుడు రమేష్ సర్వేపల్లి పోలీస్ అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## 13వ వార్డులో ఇంటింటి సర్వే ను పరిశీలించిన చైర్ పర్సన్ జక్కులశ్వేతశ్రీధర్...

**బెల్లంపల్లి డిసెంబర్ 31వార్తాప్రభ)** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా. చేపట్టిన ఇంటింటి సర్వేలో భాగంగా మంగళవారం బెల్లంపల్లి పట్టణం13వ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్ బండి ప్రభాకర్ తో కలిసి సర్వే ను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత శ్రీధర్, మున్సిపల్ కమిషనర్. స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాలమేరకు చేపడుతున్న సర్వే వివరాలనమోదులో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని,అలాగే సర్వే చేస్తున్న అధికారులకు ప్రజల్ సహకరించాలనిఆమె కోరారు ఈకార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, వార్డు యూత్ సభ్యులు అఖిల్ తదితరులు పాల్గొన్నారు..

# హైదరాబాద్

## బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా హరిప్రసాద్ నియామకం.



**కూకట్ పల్లి,డిసెంబర్ 31(వార్తాప్రభ):**తెలంగాణ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా జీడిమడ్ల హరిప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెల్ల మహేందర్ చేతుల దచీశీఅవగమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు హరిప్రసాద్ మంగళవారం వెల్లడించారు.తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, జిల్లా నాయకులు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడితోపాటు తనకు మద్దతిస్తున్న పార్టీ పెద్దలు, సహకరిస్తున్న మిత్రులు సన్నిహితులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ సిద్ధాంతం పట్ల నిబద్ధతతో ఉంటానని, నీతి నిజాయితీగా వ్యవహరిస్తానని అన్నారు. సహచర కార్యకర్తలు, పార్టీ కమిటీల సభ్యులతో కలిసి అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటానని ప్రకటించారు. పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా అంకిత భావంతో పని చేస్తానని స్పష్టం చేశారు.

## రాజేశ్వరి వృద్ధ అనాధ ఆశ్రమం కి చెందిన స్థలాన్ని ఆక్రమించేందుకు యత్నం

ఆవేదన వ్యక్తం చేస్తున్న నిర్వాహకులు.




**కూకట్ పల్లి,డిసెంబర్ 31(వార్తాప్రభ):**ఆల్విన్ కాలనీ డివిజన్ లోని రాజేశ్వరి వృద్ధ అనాధ ఆశ్రమం కి చెందిన స్థలాన్ని కొందరు ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని నిర్వాహకులు వాపోయారు. గతంలో జి సత్తయ్య దగ్గర తాను 16 లక్షల రూపాయలు వెచ్చించి స్థలాన్ని కొన్నానని ఇప్పుడు అతని కుమారుడు నర్సింగ్ వచ్చి బెదిరింపులకు గురి చేయడమే కాకుండా దాడికి పాల్పడుతున్నారని ఆరోపించారు. తనకు బిజెపి నేతల అండ ఉందని తాను అడిగినంత డబ్బు ఇవ్వాలని లేదంటే స్థలాన్ని ఖాళీ చేసి వెళ్లిపోవాలని బెదిరింపులకు పాల్పడుతున్నారని నిర్వాహకులు వాపోయారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ అనాధ ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నామని హైదరాబాద్ వ్యాప్తంగా ఉన్న అనాధ వ్యక్తులను వృద్ధులకు ఇక్కడ నివాసం కల్పిస్తున్నామని ఇప్పుడు ఇలా చేస్తే మేము ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొందని వాపోయారు. గత కొన్ని రోజులుగా ఇలానే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఇప్పటికే స్థానిక జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో సైతం ఫిర్యాదు చేశామని తమకు న్యాయం చేయాలని కోరారు

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 31 (వార్తాప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం,డిసెంబర్ 31లి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ప్రజలందరికీ ఆంగ్ల సంవత్సదచీశీఅవగరాది నూతన సంవత్సర శుభాకాంక్షలను బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ప్రముఖ న్యాయ వాది యెర్రా కామేష్ తెలిపారు. రానున్న నూతన సంవత్సరంలో పోలీస్, రెవెన్యూ,మీడియా ప్రతినిధులు, జిల్లా అధికారులు, కార్మికులు,కర్షకులు ,రైతులు, మహిళలు, యువతీయువకులు, విద్యార్థులు వారువారు ఎంచుకున్న రంగాల్లో ఎలాంటి ఒడిదుడుకులు,ఆటంకాలు ఎదురుకాకుండా దిగ్విజయంగా ముందుకు సాగాలని మనసారా ఆకాంక్షించారు. గడిచిన ఏడాది చేదు,తీపి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ రెట్టించిన ఉత్సాహంతో నూతన ఏడాదిని ప్రారంభించాలని ఆకాంక్షించారు.

## జనవరి 3, 2025న బహిరంగ విచారణ

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల డిసెంబర్ 31వార్తాప్రభ)**షెడ్యూల్డ్ కులముల ఉప వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమీషన్ ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి డా? జస్టిస్ షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలో జనవరి 3, 2025 రోజున ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బహిరంగ విచారణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా (ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కుమ్రంభీం ఆసిఫాబాద్) ప్రజల అభిప్రాయాలను బహిరంగ విచారణలో స్వీకరించడం జరుగుతుందని, జనవరి 3, 2025న ఉదయం 11 గం.ల నుండి మధ్యాహ్నం 2 గం౹ఎల వరకు జరుగనున్న బహిరంగ విచారణ జరుగుతుందని తెలిపారు.

# ఎడిటోరియల్

## 2024 ఏపీలో ఊహాతీత విజయం...!

అనేక విషయాలకు వేదికగా.. అనేక మలుపులకు కేంద్రంగా మారిన 2024లో ఏం జరిగిందనే విషయాలను అవలోకనం చేసుకుంటే.. చిత్ర విచిత్ర అంశాలు కళ్ల ముందు కనిపిస్తాయి. మరీ ముఖ్యంగా రాజకీయాలను శాసించిన సంవత్సరంగా 2024 చరిత్రలో నిలిచిపోయింది. అప్పటి వరకు బీజేపీ వైపు చూసినా.. తనకు అందివస్తుందో రాదన్న భావనతో ఆలోచనలో పడిన టీడీపీ అధినేత చంద్రబాబుకు బీజేపీ అందిరావడం పెద్ద ప్లస్ అయితే.. ఇదేసమయంలో బీజేపీకి టీడీపీ స్నేహం కలిసి రావడం.. డబుల్ ప్లస్. ఈ మొత్తానికి కారణమైన జనసేన అధినేత పవన్ కల్యాణ్ గెలుపు మరో చరిత్ర. వెరసి.. మొత్తగా కూటమి సర్కారు ఏర్పడడం.. బీజేపీతో చెలిమి వంటివి టీడీపీకి కలిసి వచ్చిన పరిణామాలు 2024లోనే చోటు చేసుకున్నాయి. ఇక, తమదే అధికారం అనుకుని మురిసిపోయినా.. జగన్‌కు ఈ సంవత్సరం చావు దెబ్బ కొట్టింది. కనీసంలో కనీసం 10 శాతం సీట్లు కూడా దక్కక ప్రధాన ప్రతిపక్ష హెూదా కోసం.. హైకోర్టు ముందు చేతులు కట్టుకుని నిలబడే పరిస్థితిని తీసుకువచ్చింది కూడా ఈ సంవత్సరమే.న అంతేనా.. ప్రజల తీర్పు ఎంత కఠినంగా ఉంటుందో కూడా.. అటు కేంద్రంలోనూ.. ఇటు ఏపీలోనూ చూపించిన సంవత్సరం 2024. అసలు గెలుపు గుర్రం ఎక్కుతారా? అనుకున్నవారు.. గెలిచి చూపించారు. ఇంకేముంది.. టికెట్ ఇస్తే గెలుపు ఖాయం అనుకున్నవారు.. డిపాజిట్లు కోల్పోయారు. కొంగు చాపి కన్నీళ్లు పెట్టినా.. కనికరించని వారు కూడా ఉన్నారు. మొత్తంగా 2024 రాజకీ యాల్లో పెను సంచలనాలకు వేదికగా మారింది. నాయకులకు కొత్తదారులు చూపింది. నిరసనలు, ఉద్యమాలకు వ్యతిరేకం అన్న వైసీపీ అధినేత జగన్.. రోడ్డు బాట పట్టే రోజులు తెచ్చింది కూడా ఈ సంవత్సరమే కావడం గమనార్హం. అదేసమయంలో ఊహించని విధంగా మంత్రులు అయిన వారు.. మంత్రి పదవులు ఖాయమని అనుకుని నిట్టూర్చిన వారి సంఖ్య లెక్కలేదు. కూటమి సర్కారు రావడం ఒక కొత్త మలుపు అయితే.. వచ్చీరాగానే అమరావతి రాజధాని పట్టాలెక్కించే క్రతువును భుజాల కెత్తుకోవడం.. కేంద్రం నుంచినిధులు రాబట్టడం.. అధికారుల్లో చలనం కలిగించడం వంటివి చంద్రబాబు మార్కు పాలనకు కూడా ఈ ఏడాది పురుడు పోసిందనే చెప్పాలి. ఈ ఒక్క సంవత్సరం గెలిస్తే.. మనకు తిరుగులేదన్న నాయకులకు చాచి కొట్టింది కూడా 2024. అదేసమయంలో అనేక మార్పులకు నాంది పలికింది. తన అనుకున్నవారు దూరమైన నాయకులు.. పార్టీలు కూడా ఉన్నాయి. ఇక, కుటుంబ సమస్యలను ప్రజా సమస్యలుగా మలిచి విఫలమైన నాయకులు కూడా ఈ ఏడాది స్పష్టంగా కనిపించారు. వెరసి.. ఊహించని ఫలితాన్ని ప్రజలకు అందించింది 2024!!.

## నూతన సంవత్సరం సందర్భంగా ఆక్స్ఫర్డ్ స్కూల్లో ముగ్గుల పోటీలు




ఇబ్రహీంపట్నం డిసెంబర్ 31(వార్తా ప్రభ ప్రతినిధి):-స్థానిక గుంటూరు ఆక్స్ఫర్డ్ పాఠశాలలో నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం నాడు స్కూల్ ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అమ్మమ్మ, అమ్మ, కూతురు మూడు తరాలు కలిసి ముగ్గుల పోటీలో పాల్గొనడం ఈ కార్యక్రమం యొక్క ప్రత్యేకత. ఈ ముగ్గుల పోటీలలో పలువురు ఒత్సాహికులు పాల్గొన్నారు. విభిన్న తరహా ముగ్గులతో ప్రతిభ కనబరిచారు. ముఖ్యంగా సాంప్రదాయ పద్ధతిలో సంక్రాంతి పండుగ ముగ్గు, ఆడపిల్లల్ని కాపాడండి అంటూ వేసిన ముగ్గు విశేషంగా కట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపల్ ఎలమందరావు పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలతో పాటు వారి కుటుంబ సభ్యులను ఉత్సా పరిచే విధంగా కార్యక్రమాలలో కూడా భాగస్వాములు చేయడం ఆక్స్ఫర్డ్ స్కూల్ ప్రత్యేకత అని, తమకు సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇసుక రిచ్ ల కోసం స్థలం పరిశీలన



సంగం, డిసెంబర్ 31 (వార్తాప్రభ) : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం బీరాపేరు సమీపంలోని పెన్నా నదిలో హైకోర్టు ఆదేశాల మేరకు టెండర్ దక్కించుకున్న పలు సొసైటీలకు ఇసుక రీచ్ లు కేటాయించేందుకు ఇరిగేషన్, మైనింగ్ ,రెవెన్యూ, పోలీస్ అధికారులు స్థల పరిశీలన చేశారు. డ్రెడ్జింగ్ పద్దతి లో ఇసుక తవ్వకాలు జరిపేందుకు రీచ్ లోకి ర్యాంపు లు ఏర్పాటుకు వారు స్థల పరిశీలన చేసి రీచ్ లు సొసైటీ లకు కేటాయించారు. ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ ఈ.ఈ నాగరాజు, హై కోర్టు లాయర్, తహసీల్దార్ సోమ్లా నాయక్, ఏ.ఈ వినయ్, ఏఎస్సై జాకీర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల వత్సర ఆగమనము-2025




ఆంగ్ల నూతన వత్సరము
అరుదెంచెను గొప్పగా
గత వత్సరాన్ని తరిమెను
అత్యంత వేగంగా
అంబరమంత సంబరాన్ని
మోసుకుని అడుగుపెట్టెను
నింపుతూ ఉత్తేజాన్ని
ప్రేమగా భుజము తట్టెను
ఆంగ్ల వత్సర ఆగమనము
అభివృద్ధికి ఆరంభము
మిగిలిన పాత వత్సర
పనులకిదే శ్రీకారము
గత యేడు వైఫల్యాలు
బేరీజు వేసుకుని ఇక
సాధించాలి విజయాలు
వర్ధిల్లాలి జీవితాలు

**గద్వాల సోమన్న**
,ఎమ్మిగనూరు,9966414580

# పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ స్వయంగా అందించిన విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





విజయవాడ పశ్చిమ డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం అజిత్ సింగ్ నగర్, డాబా కొట్లు పరిసర ప్రాంతాలని పర్యటించి పెన్షన్ లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు పంపిణీ చేశారు. ఆ ప్రాంతాల్లో గల పెన్షన్ దారుల ఆధార్ కార్డు పరిశీలించి, ఫేస్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్ ఆర్ ఎస్ ) ద్వారా చెక్ చేసి, వారికి పెన్షన్ డబ్బులు అందించారు. వారితో మాట్లాడి వాళ్లకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ప్రతినెల పెన్షన్ వస్తుందా లేదా, ఇంటికి వచ్చి ఇస్తున్నారా లేదా, ఎంత డబ్బులు ఇస్తున్నారు లాంటి ప్రశ్నలు వాళ్ళని అడిగి, ప్రతినెలా ఇస్తున్న పెన్షన్ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉదయం ఆరింటికల్లా పెన్షన్ పంపిణీ మొదలుపెట్టాలని, పెన్షన్ పంపిణీలో ఎటువంటి అలసత్వం వహించరాదని, పెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి కచ్చితంగా పెన్షన్ అందించాలని అన్నారు. ఈ పర్యటనలో కమిషనర్ తో పాటు ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు.సి.డి) వెంకటనారాయణ, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, విఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిఆర్ బాండ్స్ కమిటీ సమీక్ష సమావేశం

**14 దరఖాస్తుదారుల టిడిఆర్ బాండ్లపై సమగ్ర పరిశీలన**



విజయవాడ పశ్చిమ డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ప్రధాన కార్యాలయంలో గల తమ ఛాంబర్ లో మంగళవారం ఉదయం టి డి ఆర్ బాండ్స్ స్క్రుటినీ కమిటీ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్కిల్ వన్ పరిధిలోగల భవానిపురం ప్రాంతంలోని పునమిఘాట్ వద్దగల ప్రాంతం, ఆంధ్రప్రభ కాలనీ రోడ్డు విస్తరణ, డోర్నకల్ రోడ్డు విస్తరణ, కార్ల మార్క్స్ రోడ్ విస్తరణ, సర్కిల్ 3 పరిధిలో గల ఎన్టీఆర్ సర్కిల్ నుండి యనమలకుదురు డొంక రోడ్డు విస్తరణ వంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో టి డి ఆర్ బాండ్స్ కోసం అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా చేసుకున్న 14 దరఖాస్తుల గురించి సభ్యులు చర్చించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కమిటీ సభ్యులందరూ వచ్చిన దరఖాస్తులపై సమగ్ర విచారణ చేసి రోడ్ డెవలప్మెంట్ ప్లాన్ ప్రకారం గా ఉందా లేదా అని నిర్ధారించుకొని, మరొకసారి రికార్డ్స్ వెరిఫై చేసి, ప్రభుత్వం ఉన్న అనుమతులు కనుగుణంగా చర్యలు తీసుకోవాలని నిర్ధారించారు. ఈ సమావేశంలో నార్త్ తాసిల్దార్ సూర్యారావు, డిప్యూటీ కమిషనర్ (రెవిన్యూ) విజయవాడ నగరపాలక సంస్థ జీ.సృజన, జాయింట్ సబ్ రిజిస్టర్ గుణదల నందేశ్వరరావు, డిప్యూటీ సిటీ ప్లానర్ విజయవాడ నగరపాలక సంస్థ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రాంబాబు. మోహన్ బాబు, ఇతర కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# అభివృద్ధికి స్వాగతం చెబుతూ ప్రతి కుటుంబంలో ఒక్కరూ ఎంటర్ ప్రెన్యూర్ గా ఎదగాలి

- ప్రజలకు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు



విజయవాడ పశ్చిమ డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి) నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, వారి జీవితాల్లో కొత్త వెలుగులు రావాలని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఆకాంక్షించారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎంపి కేశినేని శివనాథ్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతి కుటుంబం ఆర్థిక స్వావలంబన వైపు అడుగులు వేయాలంటే, ప్రతి ఇంటి నుండి ఒక ఎంటర్‌ప్రెన్యూర్ రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు అందరికీ మార్గదర్శకమని అభిప్రాయపడ్డారు. యువతీ, యువకులు, మహిళలు, నిరుద్యోగులు జాతీయ గ్రామీణ స్వయం ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించుకుని స్వయం ఉపాధి రంగంలో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. నూతన ఆలోచనలకు, ఆత్మవిశ్వాసానికి ఈ కొత్త సంవత్సరం ఒక పునాది కావాలన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టే విధంగా కృషి చేయటంతో పాటు , ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తానన్నారు. 2025 సంవత్సరం ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా సమృద్ధిగా సంపద, సుఖ సంతోషాలు. వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# చైన్ స్నాచర్ అరెస్ట్

**నిందితుడి వద్ద నుండి సుమారు 12 లక్షల రూపాయల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం.**



విజయవాడ పశ్చిమ డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఈ మధ్యకాలంలో ఎక్కువగా జరుగుతున్న చైన్ స్నాచింగ్ లపై మరియు దొంగతనాలపై దృష్టి సారించాలని నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆయా పోలీస్ స్టేషన్లో సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అనుమానితులపై పటిష్టమైన ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో రూరల్ డిసిపి కే ఉమా మహేశ్వర రాజు సూచనలతో నందిగామ ఏసిపి ఏ బి జి తిలక్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట సి ఐ పోలాకి వెంకటేశ్వర్లు , వత్సవాయి పోలీస్ స్టేషన్ ఎస్సై, వారి సిబ్బందితో భీమవరం క్రాస్ రోడ్డు సమీపంలో పక్కా సమాచారం మేరకు ఒక వ్యక్తిని అదుపులో తీసుకొని విచారించి అరెస్టు చేశారు.నిందితుడు తెలంగాణ, సూర్యాపేట జిల్లా, కోదాడకు చెందిన బర్మావత్తు నాగరాజు (36 ) గా నిర్ధారించారు. పోలీసుల విచారణలోనిందితుడు వారి గ్రామంలో డీజే నిర్వహిస్తుంటాడు, ఈ క్రమంలో అతను జల్సాలు మరియు చెడు వ్యసనాలు అలవాటు పడ్డాడు, వచ్చే డబ్బులు తన జల్సాలకు సరిపోక ఏ విధంగానైనా సులభంగా డబ్బు సంపాదించి జల్సాలు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఒంటరిగా ఉన్న మహిళల మెడలోని బంగారు ఆభరణాలను లాక్కొని వెళ్లిపోవాలని నిర్ణయించుకొని తనకు ఉన్న గ్లామర్ బైక్ తో వారి ఊరి చుట్టుపక్కల గ్రామాలలో తిరుగుతూ ఎక్కడైనా ఒంటరిగా పెద్ద వయసు మహిళలు కనబడితే అదును చూసుకొని వారి మెడలోని చైన్ లాక్కొని పారిపోతుంటాడు .ఈ విధంగా ఇతను జగ్గయ్యపేట పరిధిలో మూడు నేరాలు, నందిగామ పరిధిలో రెండు నేరాలు, తెలంగాణ రాష్ట్రంలో రెండు తెనాలిలో ఒక నేరం చేశాడని పోలీసులు నిజం రాబట్టారు. మంగళవారం ఉదయం జగ్గయ్యపేట సిఐ పోలాకి వెంకటేశ్వర్లు, వత్సవాయి పోలీస్ స్టేషన్ ఎస్సై వారి సిబ్బందితో భీమవరం క్రాస్ రోడ్డు సమీపంలో పక్కా సమాచారం మేరకు నిందితుడిని అదుపులో తీసుకొని విచారించి అతని వద్ద నుండి ఎనిమిది చైన్ స్నాచింగ్ కేసులలోని సుమారు రూ 12 లక్షల విలువైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని అరెస్టు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా చైన్స్ స్నాచర్ ను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని పోలీస్ కమిషనర్ , ఇతర అధికారులు అభినందించారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు తో ప్రారంభం అయిన నూతన సంవత్సర వేడుకలు



కనిగిరి డిసెంబర్ 31 వార్తా ప్రభ ప్రతినిధి కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను 269 బూత్ ఇంచార్జ్ ఫత్తు మస్తాన్, సచివాలయా సిబ్బంది గాయత్రీ తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. జనవరి 1 నూతన సంవత్సరం కావడంతో ఒకరోజు ముందుగానే పెన్షన్ లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పామూరు పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ ఖాజా రహమతుల్లా, పామూరు ఫోర్ మెన్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా, టిడిపి నాయకులు షేక్ హాజీ గౌస్, మొబీన మౌలాలి, సింగనపల్లి హాజీ మస్తాన్ పాల్గొన్నారు.

## జనవరి రెండో తేదీన విజయవాడ పాత శివాలయంకి చెందిన ఐదు షాపులు బహిరంగ వేలం

విజయవాడ పశ్చిమ డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిపాతబస్తీ శ్రీ భ్రమరాంబ స్వామి వారి దేవస్థానం (పాత శివాలయం) శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయానికి చెందిన ఐదు షాపులను జనవరి రెండో తేదీన ఉదయం 10 గంటలకు అద్దెకిచ్చేందుకు బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో నటరాజ షణ్ముఖం ఒక ప్రకటనలో తెలిపారు. గవర్నర్ పేట పెద్ది బొట్ల వారి వీధి ఉన్న దుకాణాల వద్ద ఈ వేలంపాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేవస్థాన కార్యాలయంలో పూర్తి నిబంధనలు, వివరాలు పొంది వేలంపాటలో పాల్గొనవలసిందిగా ఈవో తన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## తెల్లారకముందే లబ్ధిదారులకు చేతిలో పింఛన్లు నగదు


- నూతన సంవత్సరానికి ఒక రోజు ముందే పింఛన్లు పండుగ
- ఎన్డీయే కూటమి ప్రభుత్వ పాలనలో లబ్ధిదారులకు పండుగే పండుగ
- 53 వ,డివిజన్ కార్పొరేటర్ మహదేవు అప్పాజీరావు




విజయవాడ పశ్చిమ డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)తెల్లారక ముందే లబ్ధిదారులకు చేతికి పింఛన్లు నగదు అందించడం జరిగిందని, నూతన సంవత్సరానికి ఒకరోజు ముందే పింఛన్లు పండుగ వచ్చిందని 53 వ,డివిజన్ కార్పొరేటర్ మహదేవు అప్పాజీరావు అన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పాలనలో లబ్ధిదారులకు పండుగే పండుగని ఆయన తెలిపారు. మంగళవారం ఉదయం డివిజనులో పర్యటించిన ఆయన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో180 సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీ రబ్బాని, 179 ఎడ్యుకేషన్ సెక్రటేరి శ్రీకాంత్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ వైద్యశాలలలో వసతులను మెరుగు పెంచండి

**విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**






విజయవాడ పశ్చిమ డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడలోని నగరపాలక సంస్థ వైద్యశాలల్లో మరిన్ని వసతులను పెంచమని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం ముత్యాలంపాడు, జింఖాన, హనుమాన్ పేటలో ఉన్న విజయవాడ నగరపాలక సంస్థ వారి వైద్యశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేవలం పర్యటించిన ప్రదేశాలలోనే కాకుండా విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల వైద్యశాలలలో ఎటువంటి మరమ్మతులు ఉన్న వెంటనే మరమ్మతులు చేయించాలని వసతులు మరిన్ని పెంచమని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో కమిషనర్ తో పాటు ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్యనగర్ లో 8.5 లక్షల వ్యయంతో రూపుదిద్దుకొంటున్న సిసి రోడ్లు

**పనులను పరిశీలించిన తెదేపా నాయకులు మైలవరపు కృష్ణ**



విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 31: (వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక 45వ డివిజన్ లోని ఏకలవ్య నగర్ లో 8.5 లక్షల రూపాయలు వ్యయం తో రెండు సిమెంట్ రోడ్ల పనులు రూపుదిద్దు కొంటున్నాయి. మంగళవారం రోడ్డు పనులను 45వ డివిజన్ తెలుగుదేశం నాయకులు కృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళలకు కృష్ణ మాట్లాడుతూ పశ్చిమ శాసనసభ్యులు వై సుజనా చౌదరి, విజయవాడ ఎంపీ కేసినేని శివనాద్ మార్గదర్శకత్వంలో డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీ బుచ్చిబాబు, కాంట్రాక్టర్ ప్రసాద్, శివ, అబ్రహం ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఏడాదైనా పోలీసుల సంక్షేమ పథకాలు అమలు చెయ్యండి మహా ప్రభో

**● ప్రభుత్వం మారినా మారని పోలీసుల తలరాతలు ● ఎండనకా వాననకా చలిపులి కోరల్లో తప్పనిసరి విధులు ● వారాంతపు సెలవులు అమలు నోచుకోలేదు. తమకు చట్ట ప్రకారం రావాల్సిన పథకాలు అమలు లేదు ● రాష్ట్రవ్యాప్తంగా పోలీసుల గోడు పట్టించుకోండి మహాశయా ● ఈ సారికూడా పోలీసుల గోడు అరణ్య రోధనేనా**

(యేమినేని వెంకట రమణ)

**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ముఖ్యమంత్రి రాకపోకల బందోబస్తు, డిప్యూటీ సీఎం వస్తుంటే పోలీసుల పరుగులే......న్యాయమూర్తుల రాకపోకల ట్రాఫిక్ క్లియరెన్స్.....అంబులెన్స్ కి అడ్డంకులు తొలిగింపు..ఇలా రోడ్డుపై నిరంతరం పరుగులు...గొడవలు, దొమ్మిలు, రాజకీయ రణరంగాలు, రౌడీ మూకల ఆగడాలు అణగారింపు చర్యలు ఇలా జనజీవనంలో ఎవ్వరికీ పట్టని భాద్యతలు నిర్వహించే పోలీసుల వెతలు పట్ల పాలకులు దృష్టి సారించక పోవడం విడ్డురమే.......ఓ రాజకీయ పార్టీ అధినేత వారాంతపు శలవులు ఆశ కలిగించడం. అమలు మాత్రం ఆటకెక్కించడం, మరో రాజకీయ కూటమి మిమ్మల్ని చంకలో బిడ్డలా చూసుకొంటామని ఆకాశంలో చంద్రుడ్ని అద్దంలో చూపించిన చందంగా వ్యవహరించడం పాపం పోలీసులు ఆశలు చావక ఎదురు చూడ్డం అలవాటుగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో కడప జిల్లా కు చెందిన హెడ్ కానిస్టేబుల్ దేవేంద్రారెడ్డి సీఎం సార్ కి డిప్యూటీ సీఎం కి లోకేష్ కి వాట్సాప్ వేదికగా వదిలిన వినతిపత్రం బాణం పాలకుల గుండెల్లో గుచ్చుకొంటుందని ఆశిద్దాం...ఆయన మాటల్లో.... అందరికీ నమస్కారం సార్ నా పేరు దేవేంద్రారెడ్డి నేను కడప జిల్లా హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్నాను. సార్ గవర్నమెంట్ వచ్చి ఇప్పటికీ 7 నెలలు అయినది మేము ఎంతగానో ఎదురు చూస్తున్నా పాత బకాయిలు అనగా ఎస్ ఎల్ ఎస్, గాని, ఏ ఎస్ ఎల్ ఎస్ గాని,టి ఏ లు గాని,డి ఏ లు గానీ ఐఆర్ గానీ జిపిఎఫ్ లోన్ గాని ఏ పి జి ఎల్ ఐ లోను గాని, ఎరియర్స్ గాని ఏవైనా ఈ గవర్నమెంట్ వస్తే మాకు న్యాయం జరుగుతుంది అని అందరం ఎదురు చూస్తున్నాం....






కానీ ఏడు నెలలు అయిపోతున్నా కూడా ఇంతవరకు వీటిలో ఏ ఒక్కటి కూడా మాకు అందలేదు ఎందుకు సార్ మా మీద చిన్న చూపు సాక్షాత్తు సీఎం గారే త్వరలో పోలీసులకు అందరికంటే ముందుగా క్లియర్ చేస్తా అన్నాడు కానీ ఇంతవరకు చేయలేదు మేము ఈరోజు పడతాయి రేపు పడతాయి అని ఎదురు చూస్తూ చాలా ఆవేదనకు గురవుతున్నాం సార్ నాలాంటి మధ్యతరగతి పోలీసులు చాలా మంది బాధపడుతున్నారు సార్. కనీసం క్రిస్మస్ కు పై వాటిలో ఏ ఒక్కటి అయినా పడతాయి అని ఎదురు చూశాం సార్ .కానీ ఏమీ పడలేదు కనీసం మా అవసరాలకు మా జీతం నుండి రికవరీ చేసుకున్న ఏ పి జి ఎల్ ఐ గాని,జి పి ఎఫ్ నుండి లోను పెట్టుకుంటే అదికూడా పెండింగ్ పెడితే మా బాధలు ఎవరికి చెప్పుకోవాలి సార్ మరి మీ ఉద్దేశంలో ఎప్పుడు వదలాలనుకుంటున్నారు. సార్ చెప్తే దాన్ని బట్టి మేము అప్పులన్న చేసుకుంటాం సార్.ఇప్పటికే అప్పులపాలయ్యాం సార్. అసోసియేషన్ వాళ్లు మూడు నెలలకు ఒకసారి వస్తారు. ఒక రిప్రజెంటేషన్ ఇచ్చాము సానుకూలంగా స్పందించారని చెప్పి ఒక వీడియో పెట్టి మీడియా ముందు వస్తారు. మళ్ళీ కనపడరు. మళ్లీ కొద్ది రోజుల తర్వాత ఒక రిప్రెజెంటేషన్ పట్టుకొని మళ్లీ సేమ్ డైలాగు చెబుతూ సానుకూలంగా స్పందించారు. త్వరలో వస్తాయి మీకు అని అంటారు వెళ్ళిపోతారు. కానీ ఏ ఒక్కటి కూడా ఇంతవరకు మా బ్యాంకు ఖాతాల్లో పడలేదు. మేము ఎవరిని అడగాలి మా బాధ ఎవరికి చెప్పుకోవాలి. మీరే చెప్పాలి సార్. బాధతో మీ పోలీసులు అంటూ దేవేంద్ర రెడ్డి వేడుకోలు తో నైనా పాలకులకు మేలుకొలుపు జరుగుతుందని ఆశిద్దాం.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



**కనిగిరి డిసెంబర్ 31 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాత జ్ఞాపకాలను చెరిపేసి కొత్త ఆశలతో, కొత్త ఆశయాలతో ప్రతి ఒక్క కుటుంబం సంతోషాలతో, ఆనందాలతో దేదీప్యమానంగా వెలుగొందాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకలు శాస్త్రీయ పద్ధతిలో మన ఆచారాలకు అనుగుణంగా జరుపుకోవాలని కోరారు. నూతన సంవత్సర రోజు సంస్కృతి ఒక సంవత్సరం, ముగింపు తర్వాత మరుసటి సంవత్సర ప్రారంభ రోజు జరుపుకునే ఒక వేడుకని, న్యూ ఇయర్ డే గా ప్రపంచం అంతటా సంబరాలు జరుపుకుంటారని దారపనేని పేర్కొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన షంషూర్, హాజీ గౌస్





**కనిగిరి డిసెంబర్ 31 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పామూరు పట్టణ ముస్లిం టిడిపి నాయకులు షేక్ షంషూర్, హాజీ గౌస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాత జ్ఞాపకాలను చెరిపేసి కొత్త ఆశలతో, కొత్త ఆశయాలతో ప్రతి ఒక్క కుటుంబం సంతోషాలతో, ఆనందాలతో దేదీప్యమానంగా వెలుగొందాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకలు శాస్త్రీయ పద్ధతిలో మన ఆచారాలకు అనుగుణంగా జరుపుకోవాలని కోరారు. నూతన సంవత్సర రోజు సంస్కృతి ఒక సంవత్సరం, ముగింపు తర్వాత మరుసటి సంవత్సర ప్రారంభ రోజు జరుపుకునే ఒక వేడుకని, న్యూ ఇయర్ డే గా ప్రపంచం అంతటా సంబరాలు జరుపుకుంటారని షంషూర్, హాజీ గౌస్ పేర్కొన్నారు.

## వై.వి సుబ్బారెడ్డి ని ఆప్యాయంగా కలిసిన డాక్టర్ ఈవూరు గణేష్

**వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి రెండోసారి సి.ఎం.గా అధిరోహించేటట్లు ఉడుంపట్టుతో అడుగులు వెయ్యాలని కోరిన వై.వి. సుబ్బారెడ్డి...**



**చెరుకుపల్లి డిసెంబర్ 31 ( వార్తాప్రభ ప్రతినిధి):–** బాపట్ల జిల్లా రేపల్లె నియోజ కవర్గం ఇంచార్జి డాక్టర్ ఈవూరు గణేష్ మంగళవా రం ఉమ్మడి గుంటూరు జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ గౌరవ రాజ్యసభ సభ్యులైన వై.వి.సుబ్బారెడ్డి ని తాడేపల్లి లోని క్యాంపు కార్యా లయంలో గౌరవార్థ పూర్వకంగా కలిసి "విశ్వా వసునామ " నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, రేపల్లె నియోజకవర్గం యొక్క పార్టీ మరింత బలోపేతం చేసి అత్యంత మెజారిటీ దిశగా వ్యూహాత్మకంగా మెదలవలసిన పలు కీలకమైన అంశాలతో పాటు నూతన ఒరవడికికి శ్రీకారం చుట్టే పదునైన కమిటీల ఏర్పాటు వ్యవహారాల గురించి సుదీర్ఘంగా చర్చించారు . ఈ సందర్భంగా రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డా" ఈవూరు గణేష్ మాట్లాడుతూ "విశ్వా వసునామ " నూతన సంవత్సరము నందు నియోజకవర్గ ప్రజలందరు శుభిక్షంగా ఉండాలని నిండుమనసుతో కోరుతున్నట్లు తెలిపారు.

## అర్హులందరికీ పింఛన్లు - మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలిపట్నం డిసెంబర్ 31 (వార్తాప్రభ ప్రతినిధి)**అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఆయన మచిలీపట్నం నగరం 31వ డివిజన్ శారదానగర్ లో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను మంత్రి స్వయంగా పంపిణీ చేశారు. వీరవల్లి బసవ నాగేంద్రమ్మ, అనిశెట్టి శేషగిరిరావు, గంజల శశిరేఖకు వృద్ధాప్య పింఛన్లు, అదేవిధంగా డయాలసిస్ పేషెంట్ గంగపుత్రుని వినయ్ కుమార్ కు నూతనంగా మంజూరైన రూ.10వేలు పింఛను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు తొలిగా రూ.35తో పెన్షన్ విధానానికి శ్రీకారం చుట్టారన్నారు. తర్వాతి కాలంలో రూ.75, రూ.200 పెరిగాయని, అయితే 2014-19 టిడిపి ప్రభుత్వ హయాంలో ఒకేసారి రూ.2 వేలు పెద్ద మొత్తంలో పింఛను పెంచిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. కానీ తర్వాత వచ్చిన ప్రభుత్వం దశల వారీగా మాత్రమే రూ.3వేలు ఇచ్చిందన్నారు. వృద్ధాప్య, వితంతువులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు, డయాలసిస్ పేషంట్లకు రూ.10వేలు, కదలలేని పరిస్థితుల్లో ఉండి పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.15వేల పింఛన్లను అందించి వారిని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటోందని అన్నారు. భారతదేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనంతగా ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం పెద్ద మొత్తంలో పింఛన్లను అందిస్తోందని, రాష్ట్రంలో 64 లక్షల మంది పింఛనుదారులకు సంవత్సరానికి సరాసరి



రూ.33 వేల కోట్లకు పైగా ఇందుకోసం వెచ్చిస్తోందని మంత్రి తెలిపారు. ఈ రీతిగా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నిటినీ ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. ఇప్పటికే ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని తెలుపుతూ త్వరలోనే ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు ముఖ్యమంత్రి అడుగులు ముందుకు వేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకునే చర్యల వల్ల రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని అన్నారు. మచిలీపట్నం నియోజకవర్గం మొత్తం మీద ప్రస్తుతం కొత్తగా 24 పింఛన్లు మంజూరు కాగా, వాటిలో పట్టణంలో 12, గ్రామాల్లో 12 పింఛన్లు మంజూరైనట్లు మంత్రి తెలిపారు. 31వ డివిజన్ పార్టీ ఇన్చార్జి అనల నాగులు, 30వ డివిజన్ ఇంచార్జ్ పిప్పల్ల వెంకన్న, నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, మాజీ జెడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్, కూటమి నాయకులు తలారి సోమశేఖర్, ఇలియాస్ పాషా, లంకేష్ శేషగిరిరావు, మాదివాడ రాము తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు భోజన పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్న నారా లోకేష్

**ఇంటర్ విద్యార్థులు ఫలితాలలో కళాశాలకు గుర్తింపు తేవాలి**



**మచిలిపట్నం డిసెంబర్ 31 (వార్తాప్రభ ప్రతినిధి)**ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో చేయవలసిన సన్నాహ ఏర్పాట్లపై మంగళవారం బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ డైరెక్టర్ కృత్తికా శుక్ల, సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ రాష్ట్ర డైరెక్టర్ శ్రీనివాసరావులతో కలిసి మచిలీపట్నం లేడీ యాంపిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్, డైరెక్టర్ కృత్తికా శుక్లా మాట్లాడుతూ జనవరి మూడో తేదీన మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని లాంఛనంగా ప్రారంభించే అవకాశం ఉన్నందున ఎటువంటి లోటుపోట్లు లేకుండా అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పా ట్లు చేసి సిద్ధంగా ఉండాలన్నారు. మంత్రి కార్యక్రమం అధికారికంగా ఖరారు కావలసి ఉందన్నారు.

**నూరు శాతం ఉత్తీర్ణత, ఉత్తమ ఫలితాలు సాధించిన కళాశాలగా గుర్తింపు తీసుకురండి.... కృత్తికా శుక్లా.** కళాశాల తరగతి గదిలో జూనియర్, సీనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థులతో పాఠ్యాంశాలపై ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్, డైరెక్టర్ కృత్తికా శుక్ల ముఖాముఖి నిర్వహించారు. పాఠ్యపుస్తకాలు అందరికీ అందాయా, లెక్చరర్ల బోధన ఏ విధంగా ఉంది అని విద్యార్థులను అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. డిజిటల్ క్లాస్ రూమ్ లో ఆన్లైన్ పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు.అనంతరం ఆమె మాట్లాడుతూ సిలబస్ పూర్తయినందున పరీక్షలు రాసేందుకు సిద్ధంగా ఉండాలని, తక్కువ సమయం ఉన్నందున పాఠ్యాంశాలపై పట్టు సాధించాలన్నారు. బాగా చదివి నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలని ఆమె విద్యార్థులకు ఉద్బోధించారు.

**సైన్స్ ల్యాబ్ లు, ఆర్వో ప్లాంట్ పరిశీలన.** కళాశాలలో విద్యార్థులకు అందుబాటులో ఉన్న బయాలజీ, కెమిస్ట్రీ ల్యాబ్ లను పరిశీలిం చారు. ప్రాక్టికల్ పరీక్షలకు అన్ని పరికరాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఆర్వో ప్లాంట్ పనితీరును పరిశీలించారు.

**కళాశాలలో అభివృద్ధి పనుల పరిశీలన.** కళాశాలలో ఇప్పటికే పూర్తయిన అభివృద్ధి పనులు, మిగిలిన పనులను పరిశీలించి ఇంకను పూర్తి కావలసిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ కృత్తికా శుక్లా అధికారులను ఆదేశించారు.సమావేశం, ఏర్పాట్ల పరిశీలనలో ఆర్జెడి ఐ.శారద, డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పిబి సాల్మన్ రాజు, డీఈవో రామారావు, కళాశాల ప్రిన్సిపాల్ పి సుందర్ లక్ష్మి ఉన్నారు.

## మ్మెల్యే వసంత కు ఉరుసు మహోత్సవ ఆహ్వానం

**కొండపల్లి హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా ఉరుసు మహోత్సవాలకు ముఖ్యఅతిథిగా రావాలని ఆహ్వానించిన కమిటీ సభ్యులు**



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 31(వార్తా ప్రభ ప్రతినిధి):–**కొండపల్లి పట్టణంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా 428వ ఉరుసు మహోత్సవాలు జనవరి 9,10,11 తేదీలలో జరగనున్నాయి. ఈ ఉరుసు మహోత్సవాలకు ముఖ్యఅతిథిగా రావాల్సిందిగా కమిటీ సభ్యులు మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాదు కు ఆహ్వానం అందించారు. కార్యాలయంలో కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ను మంగళవారం కలిశారు. ఈ మహోత్సవాలకు తప్పకుండా హాజరవుతానని, వేలాదిగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసేందుకు అధికారులకు తగు సూచనలు ఇస్తానని, మహోత్సవం విజయవంతం అవటానికి తన వంతు కృషి అందిస్తానని ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉరుసు కమిటీ సభ్యులు ఎస్ఎం ఫైజాన్, మహమ్మద్ అఫ్సర్, షేక్ మహబూబ్ సుభాని, శమ్స్ తబ్రజ్ అలీ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిగూడెం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో నాగేశ్వరరెడ్డి,



**రెడ్డిగూడెం డిసెంబర్ 31 (వార్తాప్రభ ప్రతినిధి)):**మంగళవారం ఉదయం రెడ్డిగూడెం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో నాగేశ్వరరెడ్డి మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ పేద వర్గాల కోసం సామాజిక భద్రత పింఛన్లు అందించడంలో దేశంలోనే చంద్రబాబు నాయుడు ముందున్నారని, పింఛన్ల మొత్తాన్ని పెంచి ఎక్కువమందికి పింఛను అందేలాగా కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుందని రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని పేదల కోసం చంద్రబాబు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని నాగేశ్వరరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు పైడమర్ల కిరణ్ కుమార్ రెడ్డి పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**-వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు**



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్త ఆశలు, ఆకాంక్షలతో 2025 లోకి అడుగు పెడుతున్న సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024 ఏడాదిలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని నూతన ఏడాదిలో మరింత పట్టుదల, కృషితో సవాళ్లను అధిగమించి ప్రజలందరూ విజయాలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. నూతన లక్ష్యాలను చేరుకోవడానికి, కొత్త అవకాశాలను అన్వేషించడానికి 2025 సంవత్సరం స్ఫూర్తిని ఇవ్వాలని కోరుకున్నారు. ఈ కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఐశ్వర్యాన్ని తీసుకువచ్చే ఏడాది కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. సెంట్రల్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్క కుటుంబంలోనూ ఆనందం నింపే సంవత్సరంగా 2025 గుర్తుండిపోవాలని కోరుకుంటూ.. ప్రజలందరికీ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**మచిలిపట్నం డిసెంబర్ 31 (వార్తాప్రభ ప్రతినిధి)**రాబోయే వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడకుండా, తాగునీటి పథకాల పనులన్నీ సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్ లో ఆర్డబ్ల్యూఎస్, గనులు, ఎపి విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థల ద్వారా పార్లమెంటు సభ్యుని నిధులు, సి ఎస్ ఆర్ నిధులు, డిస్టిక్ మినరల్ ఫండ్, నాబార్డ్ నిధులతో చేపట్టిన పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడకుండా తాగునీటి పథకాల పనులు, ఫిల్టర్ బెడ్ మరమత్తు పనులు వేగవంతం చేయాలని అన్నారు. సి ఎస్ ఆర్ నిధులతో చేపట్టిన పనులు బాగా ఆలస్యం అవుతున్నాయని, పనుల పురోగతి లేకపోవడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు చేపట్టిన పనులు నాణ్యతతో త్వరగా పూర్తయ్యేలా చూడాలని కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలన్నారు. బిల్లులు చెల్లించకపోతే గుత్తేదారులు పనులు ఎలా చేస్తారని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. అప్పటివరకు పూర్తయిన పనుల యొక్క పార్ట్ బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లింపుల కోసం అప్లోడ్ చేయాలని, పనులు చేసిన గుత్తేదారుల వెంటనే బిల్లులు చెల్లించాలని, చేసిన పనులకు త్వరగా బిల్లులు వస్తాయని గుత్తేదారులలో నమ్మకం కలిగించాలన్నారు. ఫిబ్రవరి ఆఖరు నాటికి చేపట్టిన పనులన్నీ పూర్తి కావాలన్నారు. జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి నటరాజ్, ఏపీ విద్య సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ఈఈ రాయన్న, ఆర్డబ్ల్యూఎస్ డీఈ, ఏఈ లు పాల్గొన్నారు

## రెవెన్యూ సదస్సులతో భు సమస్యలకు పరిష్కారం

**తహసీల్దార్ వెంకటేశ్వర్లు**



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 31(వార్తా ప్రభ ప్రతినిధి):–** భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు లను ప్రజలు వినియోగించుకోవాలని ఇబ్రహీం పట్నం తహసీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు.మండల పరిధిలో మూలపాడు మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సదస్సులో సర్వే కోసం మరియు భూ సమస్యల పై అర్జీలు వచ్చాయని తహసీల్దార్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం తగిన ఆధారాలతో అర్జీలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్**
**ఇంటింటికి వెళ్లి పింఛన్ నగదు అందచేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 31(వార్తా ప్రభ ప్రతినిధి):-** పేదల పక్షాన కూటమి ప్రభుత్వం నిలబడి ఉంది. దేశంలోనే అత్యధిక పింఛన్ నగదు నెలకు వృద్ధులకు రూ.4వేలు పింఛన్ ఇస్తున్న రాష్ట్రమిది. ఒకటో తారీఖు నూతన ఆంగ్ల ఏడాది కారణంగా ఈనెలలో ఒక రోజు ముందుగానే అందిస్తున్నామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు.ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల సొమ్ము పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కృష్ణప్రసాద్ మంగళవారం ఉదయం పాల్గొన్నారు. పింఛన్ లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడారు. వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో 2,30,619 మంది లబ్ధిదారులకు రూ.98.19 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా 47,311 మందికి రూ.20,13,08,500ల సొమ్ము పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామి నిలబెట్టుకున్న నేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పేదలకు పట్టెడన్నం పెట్టగలిగిన నాడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం అన్న ఎన్టీఆర్ మాటలను సీఎం చంద్రబాబు ఆచరిస్తున్నారన్నారు.ఇకపై స్పౌజ్ కేటగిరీ పింఛన్లు ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. భర్త చనిపోతే భార్యకు స్పౌజ్ కేటగిరీలో మరుసటి నెల నుంచే పింఛన్ మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. వివిధ కారణాలతో పింఛన్ తీసుకోని వారికి రాష్ట్ర వ్యాప్తగా 50 వేల మందికి 2 లేదా 3 నెలల పింఛన్ కూడా నేడు ఒకేసారి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# జనవరి 5 న జరిగే హైన్దవ శంఖారావం జయప్రదం చెయ్యండి

**ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ పిలుపు**

**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జనవరి 5వ తారీఖు గన్నవరం కేసరపల్లిలో జరిగే హైందవ శంఖారావం కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణ సంఘాలు సంఘీయులు అందరికీ ఆహ్వానం పలుకుతూ.... ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి , విజయవాడ నగర అధ్యక్షులు పెదప్రోలు బాలసుబ్రహ్మణ్యం విశ్వకర్మ ఒక ప్రకటనలో ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. హిందువులంతా ఏకతాటిపై వచ్చి కులమత బేధాలు లేకుండా ఐకమత్యాన్ని చాటి చెప్పాలని కోరుతున్నామన్నారు. మన దేవాలయాల రక్షణ మన బాధ్యత గా భావించి విజయవాడ గన్నవరం కేసరపల్లి విమానాశ్రయం వద్ద జనవరి 5వ తారీఖున జరిగే విశ్వహిందూ పరిషత్ హైందవ శంఖారావం బహిరంగ సభకు రాష్ట్రంలో ఉన్న 28 లక్షల మంది విశ్వబ్రాహ్మణుల కు ఇదే ఆహ్వానంగా భావించి వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు.

# ఠాగూర్ పాఠశాలలో రంగవల్లుల పోటీలు



**అనుమసముద్రంపేట డిసెంబర్ 31 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ఠాగూర్ పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి రంగవల్లుల పోటీలను అంగ రంగ వైభవంగా మంగళవారం నిర్వహించారు.పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వెంకటరమణారెడ్డి ప్రధానోపాధ్యాయులు కె దొరస్వామి రెడ్డిల ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలను విద్యార్థినులకు నిర్వహించారు. ఈ పోటీలలో మొత్తం 87 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.అనంతరం బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎస్ పేట లోని కెనరా బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.రంగవల్లుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ప్రథమ స్థానంలో పదో తరగతికి చెందిన జి తేజశ్రీ సాధించడం జరిగింది.ద్వితీయ బహుమతి ఎనిమిదవ తరగతి చెందిన సిహెచ్ హారిక ఆరో తరగతికి చెందిన సిహెచ్ లక్ష్మీ ప్రణతి తృతీయ బహుమతిని అందజేశారు.అలాగే 10వ తరగతి చెందిన ఎస్ డి సోఫియా ముస్లిం మైనారిటీ బహుమతిని పొందడం జరిగింది.రంగవల్లుల పోటీలలో పాల్గొన్న 87 మంది విద్యార్థులలో 17 మంది విద్యార్థులు ముస్లిం కేటగిరీకి చెందిన వారు పాల్గొనడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు.అలాగే రంగవల్లుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను మరచిపోకుండా ప్రతి ఏడాది ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో హర్షించదగ్గ విషయమని యాజమాన్యాన్ని కొనియాడారు.చదువుతోపాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మంచిదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విజేత స్కూల్లో ముందస్తు న్యూ ఇయర్ వేడుకలు



**పొదలకూరు డిసెంబరు 31 (వార్తాప్రభ)** పట్టణంలోని శ్రీ విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తు న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కామాక్షి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బావి భారత పౌరులుగా తీర్చిదిద్దబడేవి పాఠశాలలేనని తమ పాఠశాల విద్యార్థులు చదువు క్రమశిక్షణ తో పాటు అన్ని రంగాలలో ముందుండాలని ఆమె ఆకాక్షించారు.వివిద దేశాల ప్రజలు ఎంతో ఘనంగా జరుపుకునే పండుగలలో ఆంగ్ల కొత్త సంవత్సరం ఒకటని మీరు కోరుకున్న ప్రతి కల 2025 నూతన సంవత్సరం లో నెరవేరాలని కోరుకుంటున్నా నని ఆమె తెలిపారు.15 కేజీల కేకును శ్రీ విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఉపాధ్యాయులు పిల్లలందరూ కలసి ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరుపుకుని పిల్లలకు కేకులు కట్ చేసి అందించడం జరిగింది.



# ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం

**● మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ ● ఇబ్రహీంపట్నం నుంచి తిరుపతి, విశాఖపట్నంకు ఏపీఎస్ఆర్టీసీ నూతన సర్వీసులను ప్రారంభించిన ఎమ్మెల్యే**



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 31(వార్తా ప్రభ ప్రతినిధి):-** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ ఎన్నికల హామీల అమల్లో భాగంగా వచ్చే ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తోందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ వెల్లడించారు.ఇబ్రహీంపట్నంలోని ఆర్టీసీ బస్ డిపోలో ఇబ్రహీంపట్నం నుంచి తిరుపతి, కొండపల్లి నుంచి విశాఖపట్నంకు నడిపే రెండు నూతన బస్సు సర్వీసులను శాసనసభ్యులు కృష్ణప్రసాద్ మంగళవారం సాయంత్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టాల బాటలో ఉన్న ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందన్నారు. కర్ణాటకలో, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కారణంగా అక్కడి ప్రజా రవాణా సంస్థలు కొంత ఇబ్బందుల్లో పడ్డాయన్నారు. మన రాష్ట్రంలో కూడా అమలు కానున్న ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని మహిళా సోదరీమణులు అవసరమైన మేరకే వాడుకోవాలన్నారు. అనవసరంగా బస్సుల్లో ప్రయాణం చేస్తే అది మన సంస్థకు, మన రాష్ట్రానికి కూడా నష్టమన్నారు.ఎన్టీ రామారావు కిలో రెండు రూపాయలకు బియ్యం పథకాన్ని అమలు చేస్తే దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఆ పథకాన్ని ఎన్నో రాష్ట్రాలు దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నాయన్నారు. ప్రజల కోసం ప్రభుత్వం ఏదైనా పథకం అమలు చేస్తే దాన్ని అవసరం మేరకు సద్వినియోగం చేసుకోవాలి తప్పితే దుర్వినియోగం చేసుకోకూడదన్నారు. దానివల్ల ఆనతి కాలంలోనే ఆ పథకం అటకెక్కె అవకాశం ఉందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం కూడా విజయవంతం కావాలని, దీని వల్ల ఆర్టీసీకి మంచి పేరు రావాలని ఆకాంక్షించారు.సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుపతి, వాణిజ్య రాజధాని అయిన విశాఖపట్నంకు ఇక్కడి నుంచి నడుపుతున్న ఆర్టీసీ సర్వీసులు విజయవంతంగా కావాలన్నారు. ఆర్టీసీ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చి ఈ సర్వీసులు శుభప్రదం కావాలని ఆకాంక్షించారు. ఇబ్రహీంపట్నం డిపో ప్రయాణికులకు అత్యుత్తమ సేవలందించడంలో ఎన్టీఆర్ జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉన్నందుకు డిపో మేనేజర్ ని, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు(గాంధీ), కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సంగంలో జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి ఆకస్మిక తనిఖీ



**సంగం, డిసెంబర్ 31 (వార్తాప్రభ):** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మండలం లో ఎరువులు పంపిణీ, కొరత పై వ్యవసాయాధికారి శ్రీహరిని అడిగి తెలుసుకున్నారు. ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల 85 వేల ఎకరాల్లో రైతులు వరి నాట్లు వేశారని తెలిపారు.అందుకుగాను ఇప్పటికే జిల్లాలో 57 వేల మెట్రిక్ టన్నులు ఎరువులు పంపిణీ చేశామని పేర్కొన్నారు. జిల్లాలో ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రైవేట్ డీలర్లు ఎవరైనా ఎరువులను అధిక రేట్లకు అమ్మితే లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. రైతుల కోసం ప్రత్యేకంగా హెల్ప్ లైన్ నంబర్ 8331057285 ఏర్పాటు చేశామని ఇబ్బందులు ఉంటే ఈ నంబర్ కి ఫిర్యాదు చేయాలని సూచించారు.



# ప్రతి ద్విచక్ర వాహనదారుని విలువైన ప్రాణ రక్షణ కోసమే.......

**విజయవాడ వెస్ట్ జోన్ ట్రాఫిక్ పోలీసుల కొత్త నిబంధన నో హెల్మెట్-నో ఎంట్రీ**



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ ట్రాఫిక్ పోలీసులు వాహనాలు చోదకుల విలువైన ప్రాణ రక్షణ కోసమే ప్రజల్లో హెల్మెట్ ధరించడం కోసం రోజుకొక వినూత్న ఆలోచనలతో ముందుకు వెళ్తున్నారు. అందులో భాగంగానే మంగళవారం మరో కొత్త నిబంధన"""నో హెల్మెట్-నో ఎంట్రీ"""" అమల్లోకి తీసుకొచ్చారు. ప్రకాశం బ్యారేజీ దగ్గర 'నో హెల్మెట్-నో ఎంట్రీ' పేరుతో సరికొత్త రూల్ అమలు చేస్తున్నారు. హెల్మెట్ లేకుండా గుంటూరు వైపు వెళ్లే ద్విచక్ర వాహనదారుల్ని బ్యారేజీ దగ్గర అనుమతి నిరాకరించారు. హైకోర్టు ఆదేశాలతో రోడ్డు ప్రమాదాలను నివారించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్టీఆర్ జిల్లా ట్రాఫిక్ ఏడీసీపీ ప్రసన్న కుమార్ తెలిపారు. ప్రతి పౌరుడి రక్షణ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో ప్రకాశం బ్యారేజీ దగ్గర ఈ నిబంధనను అమలు చేస్తున్నారు. ప్రజలకు హెల్మెట్ విషయంలో అవగాహన కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని కోరుతున్నారు. ఈకార్యక్రమం లో వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్ర రావు,సీఐ ఉమామహేశ్వరరావు, ఎస్ ఐ శ్రీధర్, బి లక్ష్మణరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ బాలుర వసతి గృహంలో వసతులు కరువు

**● హాస్టల్ వార్డెన్ ఎప్పుడు వస్తాడో ఎప్పుడు పోతాడో తెలియని అతని తీరు ● చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న జిల్లా ఉన్నత అధికారులు హాస్టల్లో పడకేసిన పారిశుధ్యం ● స్థానిక గ్రామ విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ● విద్యార్థుల పర్యవేక్షణ గాలిలో దీపంగా మారిన తీరు ● అర్ధరాత్రి హాస్టల్ విద్యార్థులు బయట తిరిగిన అడిగే నాధుడే కరువు**

**దంతాలపల్లి డిసెంబర్ 31 (వార్తా ప్రభ)**ప్రభుత్వ వెనుకబడిన తరగతులను అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న హాస్టల్స్ లో దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం ఎస్సీ బాలుర, వసతి గృహానికి వార్డెన్‌గా పనిచేస్తున్న వ్యక్తి ఎప్పుడొస్తాడో ఎప్పుడు పోతాడు తెలియదంటున్న స్థానికులు. రెండు మూడు రోజులకు ఒకసారి ఉద్యోగానికి వస్తు, అక్కడ పనిచేసే వర్కర్లతో విధులు సక్కబెడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరు ఉద్యోగి తన సొంత గ్రామంలో నివాసం ఉంటూ, పెద్ద ముప్పారం ఎస్సీ బాలుర వసతి గృహానికి వార్డెన్‌గా ఉంటూ సేవలందిస్తున్నట్లు స్థానికులు గుసగుసలాడు తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వార్డెన్ హాస్టల్లోనే ఉంటూ విధులు నిర్వహించాల్సి ఉంటుంది.. ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వసతి గృహంలో ఉండి విద్యార్థులకు కావలసిన ఆహారం, ఇతర సౌకర్యాలు కల్పించవలసిన వార్డెన్,వారి సొంత నివాసంలో ఉంటూ, అటు మరిపెడలో ఇటు పెద్ద ముప్పారం లో రెండు హాస్టల్లో విధులు ఎలా చక్కబెడుతున్నారో తెలియాల్సి ఉంది.ప్రస్తుతం రెండు హాస్టల్లో కలిపి 80 నుండి 100 మంది విద్యార్థులు అధికారికంగా ఉన్నారు. ఈ వసతి గృహంలో మరుగుదొడ్లు, దుర్వాసన రావడం, విశేషం. హాస్టల్ గదులలో దుమ్ము పేరుకుపోయి పారిశుధ్యం పడకేయడం చర్చనీయాంశంగా మారింది. దానితోపాటు ఆరు నుండి ఏడు నెలలుగా పిల్లల సోప్ బిల్లు కూడా ఇవ్వకపోవడం, గమనార్హం , పిల్లలు ఈ అంశంపై ప్రశ్నిస్తే విద్యార్థులను బెదిరిస్తున్నాడని విశ్వసనీయ సమాచారం. ఎస్సీ బాలుర వసతి గృహంలో వసతులు కరువై విద్యార్థులు, అనారోగ్య బారిన పడుతున్నారని, స్థానికులు చెప్పుకొస్తున్నారు. కానీ వార్డెన్ మాత్రం", కంచ చేను మేస్తే కాపు ఎవరు అన్న చందంగా" వ్యవహరించడం, విడ్డూరంగా ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల అభివృద్ధికి ఎంత కృషిచేసిన ఫలితం శూన్యం. ఇలాంటి వార్డెన్లు హాస్టల్లో విధులు నిర్వహించడం మూలంగా ప్రభుత్వానికి పెను సవాల్ గా మారుతున్నాయని చెప్పడంలో సందేశం లేదు. కావున ఇలాంటి వార్డెన్ పై జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేపట్టి, ఆయన నిర్లక్ష్య ధోరణిపై తగు చర్యలు తీసుకొని ఎస్సీ బాలుర వసతి గృహంలో ఉన్న పేద విద్యార్థులకు న్యాయం చేయాలని స్థానిక ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశంపై జిల్లా ఉన్నత అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే?









# గోపికా గీతం

(తిరుప్పావై)

**ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం**

## పదహారవ పాశురం:

"నాయగనాయ్ నిన్ర నన్దగోపనుడైయ
కోయిల్ కాప్పానే ! కొడిత్తోన్రుమ్ తోరణ
వాశల్ కాప్పానే ! మణిక్కదవమ్ తాళ్ తిరవాయ్
ఆయర్ శిరుమియరోముక్కు అఱై పఱై
మాయన్ మణివణ్ణన్ నెన్నెలేవాయ్ నేర్ న్దాన్
తోయోమాయ్ వన్దోమ్ తుయిలెళప్పాడువాన్
వాయాల్ మున్నమున్నమ్ మాత్తాదే అమ్మా! నీ
నేశ నిలైక్కదవమ్ నీక్కేలో రెమ్బావాయ్."

**వివరణ:** యాదవ సంభూతుడైన నందగోపుని ఆత్మీయమైన తిరుమాళిగను రక్షించు వాడా!
మీరు ఆత్మీయతతో మాకు ఆ గృహపు మణుల కాంతులతో ప్రకాశించే ద్వారాలు తెరిచి, లోనికి అనుమతించండి.మేము స్వామిని దర్శించడానికి మరియు ఆయన మహిమలను అనుభవించడానికి పరిశుద్ధతతో వచ్చాము.మేము గొల్ల పిల్లలు, కపటము లేని హృదయాలతో స్వామి సేవకు సిద్ధమై ఉన్నాము.మేము యాదవ వంశానికి చెందినవారము, స్వామి పట్ల అపారమైన ప్రేమతో నిండియున్నాము.ఇంద్రనీల మణి వర్ణముతో దివ్యమైన శరీరధారియగు ఆ స్వామిని,తన ఆశ్చర్యకరమైన లీలలతో యాదవ వంశానికి కీర్తి తీసుకువచ్చినవాడిని మేల్కొల్పడానికి,స్వామి సుప్రభాతాన్ని పాడేందుకు మేము ఇక్కడ ఉన్నాము.ఆయన, ఆ యాదవాధ్వపతి, మాకు 'పఱై' అను ధ్వనించెడు వాద్యమును నిత్తునని నిన్ననే వాగ్దానము చేశారు.అయితే, ఆయన నిద్రలేచేలా మేము సుప్రభాతం పాడుతున్నాము.
స్వామీ!మీరు మమ్మల్ని అడ్డుకోవద్దు, మీ నోటితో తప్పని చెప్పవద్దు.మీరు ద్వారాలు తెరిచి, మమ్మల్ని లోనికి అనుమతించి, భగవదానందాన్ని అనుభవించేందుకు అవకాశం ఇవ్వండి.మా తపస్సుకు తగిన ఫలమును అందించడానికి, స్వామిని మేల్కొల్పే శుభ కార్యానికి మమ్ము మీ కరుణతో మమ్మల్ని ఆశీర్వదించండి.
**సందేశం:**ఈ పాశురం భక్తులకు శరణాగతభావం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంది.1. భక్తులు తమ కపటాల నుండి విముక్తి, స్వచ్ఛమైన హృదయాలతో భగవంతుని సేవలో శ్రద్ధగలవారై ఉండాలి.
2. దైవ దర్శనానికి అర్హత పరిశుద్ధత మరియు భక్తి ద్వారా పొందవచ్చు.3. . దైవ గుణగానంతో, ఆధ్యాత్మిక శాంతి మరియు అనుభూతి పొందగలమనే విశ్వాసం వ్యక్తమవుతుంది.
**భక్తుల పిలుపు:**స్వామీ! మేము మిమ్మల్ని మేల్కొల్పి, మీతో శరణాగతి పొందడానికి ఆశించినాము.
మీ వాగ్దానాన్ని నెరవేర్చండి, మాకు పఱై ప్రసాదించండి, మమ్మల్ని రక్షించండి!


**ఆండాళ్ తిరువడిగలే శరణం**
రచయిత - వై.ఎస్. యాదవ్,
చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.

# పెనమలూరు ఇఓపిఆర్డిపై దాడికి కార్యదర్శుల సంఘం నిరసన.



**చల్లపల్లి: అవనిగడ్డ: డిసెంబర్ 31(వార్తాప్రభ ప్రతినిధి)** విధినిర్వహణలో ఉన్న పెనమలూరు ఇఓపిఆర్డిపై అదే గ్రామానికి చెందిన ఎం.బద్రినారాయణ దౌర్జన్యానికి పాల్పడి దాడి చేసిన ఘటనపై చల్లపల్లి మండల కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో కార్యదర్శులు నిరసన వ్యక్తం చేశారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట కొద్దిసేపు నిరసన తెలిపిన కార్యదర్శులు ఇఓఆర్డిపై దాడికి తెగబడిన బద్రినారాయణపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈమేరకు రూపొందించిన వినతిపత్రాన్ని ఇన్చార్జి ఎంపిడిఓ కి అందించి తమ అభ్యర్థనను కృష్ణా జిల్లా కలెక్టర్ కు నివేదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పేర్ని మాధవేంద్రరావు,పి.రాంబాబు లతో పాటు మండలంలోని గ్రేడ్ 1నుండీ 4వరకు ఉన్న కార్యదర్శులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగు ప్రజలందరికీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఏడాదిలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షించారు. సార్వత్రిక ఎన్నికల్లో అఖండమైన విజయం అందించిన పశ్చిమ ప్రజలకు, కూటమి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .ఈ ఏడాది ఎంతో ప్రత్యేకమైనది అన్నారు. పశ్చిమ ప్రజల ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా తమ సేవలను అందిస్తామన్నారు.కొత్త ఆకాంక్షలతో ఉత్సాహంగా కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి ఎన్డీఏ కూటమి సమిష్టిగా చేస్తున్న ప్రయత్నాలు ఫలించాలని సుజనా చౌదరి ఆకాంక్షించారు.

## స్వామివారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి- ఎమ్మెల్యే

**కదిరి: డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కదిరి పట్టణంలోని శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానము వద్ద 2025 నూతన క్యాలెండర్లను మంగళవారం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో నూతన సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాక్షించారు

# ప్రశాంతతకు భంగం కలిగిస్తే.. కఠినచర్యలు..

● గుడివాడ వన్ టౌన్ఇన్స్పెక్టర్ శ్రీనివాస్



**గుడివాడ,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** బాణాసంచా పేల్చడం వంటి వాటివలన వృద్ధులకు అలాగే చిన్న పిల్లలకు ఇబ్బంది కలిగే అవకాశం ఉన్నందున ఇలాంటి వాటికి పాల్పడితే కఠినచర్యలు ఉంటాయని గుడివాడ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం ఉదయం స్థానిక వన్ టౌన్ పి.ఎస్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ముఖ్యంగా యువతకి సూచనలు చేశారు. అలాగే డిసెంబర్ 31 అర్ధరాత్రి రోడ్డు మీద వేడుకలకు అనుమతులు లేవని, ముఖ్యంగా మద్యం సేవించి/ట్రిపుల్ రైడింగ్ చేసి వాహనము నడుప రాదని హెచ్చరించారు. అలాగే గుంపులు గుంపులుగా చేరి నడి రోడ్డుపై కేకులు కోసి అల్లర్లు చేయరాదని, డిసెంబర్ 31వ తేది రాత్రివేళ కేకలు వేస్తూ వాహనములపై తిరుగరాదని తప్పనిసరిగ 31వ తేది రాత్రివేళ పోలీస్ స్టేషన్ పరిధిలో గస్తీ ముమ్మరంగా వుంటుందన్నారు. మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనములు నడిపిన వారిపై 10వేల రూపాయలు జరిమానా, వాహనము సీజ్ ఉంటుందన్నారు. ద్విచక్ర వాహనాలకు సైలన్సర్ తీసివేసి అధిక శబ్దాలతో హోరెత్తించడం, అతి వేగంతో రోడ్లపై తిరగటం, వాహనములు నడుపుతూ విన్యాసాలు ప్రదర్శించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని స్పష్టం చేశారు. బాణాసంచా పేల్చడం వంటి వాటివలన ప్రశాంతతకు భంగం కలిగి వృద్ధులకు, చిన్న పిల్లలకు, రోగులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. కావున ఇలాంటి వాటికి పాల్పడితే తగిన కఠిన చర్యలు.. పై సూచనలను పాటించి నూతన సంవత్సర వేడుకలు ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకోవాలని సి.ఐ లు ఆకాంక్షించారు.

# కవితా సంపుటి తీయ తేనియ స్నేహం గ్రంధావిష్కరణ



**గుడివాడ,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** ప్రముఖ రచయిత్రి కవయిత్రి ఫిలాటెలిస్ట్ పుట్టి నాగలక్ష్మి రచించిన కవితా సంపుటి తీయ తేనియ స్నేహం గ్రంధావిష్కరణ జరిగింది. హైదరాబాద్ కు చెందిన లేకిని రచయిత్రుల వేదిక అధ్యక్ష ఉపాధ్యక్షులు అత్తలూరి అల్లూరి గౌరిలక్ష్మి ఆనంద మోహన్ బోస్ లు ఈ గ్రంథాన్ని ఆవిష్కరించారు. నాగవరప్పాడు లోని రచయిత్రి స్వగృహంలో ఈ గ్రంథావిష్కరణ జరిగింది. స్నేహం అనుబంధాలు అత్యాచారాలు గురువు ప్రాముఖ్యత వృద్ధుల బాధలు తదితర అంశాలతో కూడిన ఈ కవితా సంపుటిని ఆవిష్కర్తలు సమీక్షించారు. ఈ సందర్భంగా రచయిత్రి నాగలక్ష్మిని వక్తలు అభినందించారు. కవిత సంపుటి లోని అంశాలు సమాజంలో జరుగుతున్న సంఘటనలకు అద్దం పడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సాహితీ వేత్తలు సాహితీ ప్రియులు కేవిఎస్ అప్పారావు కొడాలి సోమసుందర రావు డి.ఆర్.బి ప్రసాద్ కె గాంధీబాబు వి రాఘవాచారి పీవి సత్యనారాయణ హరహర శెట్టి ప్రసాద్ వసుధ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా పింఛన్లు పెంచి ఇస్తున్నాం

● ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** ఉగాది నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించే దిశగా చంద్రన్న నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. మంగళవారం ఏడవ వార్డు పరిధిలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ఇప్పటికే పింఛన్ తీసుకుంటున్న భర్త చనిపోతే వెంటనే భార్యకు స్పౌజ్ కేటగిరి గా గుర్తిస్తూ పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా డిసెంబర్ నెలలో 542 మందికి కొత్తగా పెంచులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మహిళలకు ఇచ్చిన హామీల్లో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ఇప్పటికీ అమలు చేయడం జరిగిందన్నారు.

# గణిత ఉపాధ్యాయులు ఆళ్ల కృష్ణారావు పదవీ విరమణ మహోత్సవం




**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ వీరవల్లి ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయులు ఆళ్ల కృష్ణారావు పదవీ విరమణ మహోత్సవం ప్రధానోపాధ్యాయిని శ్రీమతి పి నిర్మల గారి అధ్యక్షతన విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వీరవల్లి ఎంపీటీసీ-1 అమృతపల్లి సూర్యనారాయణ గారు, ఎంపీటీసీ-2 డి నిర్మల, లంక సురేంద్ర మోహన్ బెనర్జీ, ఉప సర్పంచ్ శ్రీ లంకా అజయ్, గుండపనేని ఉమా వరప్రసాద్, ఆళ్ల గోపాలకృష్ణ,నందమూరి శ్రీనివాస మురళీకృష్ణ ప్రసాద్, పిల్ల రామారావు, శ్రీ వేములపల్లి శ్రీనివాసరావు, బాపులపాడు ఎంఈఓ-1 శ్రీ రామ్ బాలా సింగ్, విజన్ పివిసి కాలేజ్ ప్రిన్సిపల్ బెంగులూరు శ్రీ ఆళ్ల వెంకటాచలం, రేమల్లి ప్రధానోపాధ్యాయులు N .లూథర్ పాల్, ఎం రవీంద్ర, మరియు గ్రామస్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి ఎస్ ఎం సి కమిటీ ల భాగస్వామ్యం అవసరం





**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా బాపులపాడు మండలం బాపులపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మండల స్థాయి పాఠశాల యాజమాన్యం కమిటి చైర్మన్ మరియు ప్రధానోపాధ్యాయులు ఒక రోజు శిక్షణ నిర్వహించారు. పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు,ప్రజలు భాగస్వామ్యం ఎంతో అవసరమని ఎంఈఓ బాపులపాడు రాం బాల్ సింగ్, ఎంఈఓ 2 బట్టు సురేషకుమార్ ప్రధానోపాధ్యాయులు తోట నాగేశ్వరరావు ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమానికి అన్ని హై స్కూల్, యూపీ స్థాయి,ప్రాథమిక స్థాయి ప్రధాన ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్స్ గా డి సుజ్ఞానమ్,జి శివ శంకర్ రెడ్డి, జి లీలా సుగుణ, తదితరులు పాల్గొన్నారు.



స్పందన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్పిఎస్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో ఆదివారం రాత్రి ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. స్పందన అభివృద్ధికి కొత్త సభ్యుల్ని 25 మందిని చేర్పి.. సంస్థకు సుమారు లక్ష 50వేల రూపాయలు వసూలు చేసిన సంఘం కోశాధికారి కొనకొళ్ల సీతయ్యను ఎమ్మెల్యే రాము శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్పందన కమిటీ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ అలాగే అడిగిన వెంటనే సభ్యత్వము చేసిన వారందరికి సీతయ్య హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.

–గుడివాడ,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :

# రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి.. సంక్షేమం ట్రైలర్ మాత్రమే - ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..

● ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాము...

● నూతనంగా ప్రవేశపెట్టిన 'స్పౌజ్' పెన్షన్లను లబ్ధిదారులకు అందించిన ఎమ్మెల్యే..





**గుడివాడ,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అన్ని ట్రైలర్ మాత్రమేనని.. ముందు ముందు రోజుల్లో ఎన్నో మంచి కార్యక్రమాలు చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక 11వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాము మంగళవారం ఉదయం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్పౌజ్ పెన్షన్లను పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళుతూ ఎమ్మెల్యే రాము అందజేశారు. ఈ సందర్భంగా వార్డులో మీకోసం మీ వెనిగండ్ల కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే రాము ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి గుడివాడ ప్రజా వేదిక నిత్యం అందుబాటులో ఉంటుందని.. ప్రజా వేదికలో అందించే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల నుంచి స్పౌజ్ పేరుతో పెన్షన్ లబ్ధిదారులు మరణిస్తే.. అదే నెలలో భార్యకు పెన్షన్ ఇచ్చే మంచి కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ బి, శ్రీనివాసరావు, గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు సయ్యద్ జబీన్, షేక్ మౌలాలి, సర్కార్, పట్టపు చిన్నా, కరిముల్లా, షేక్ ఇబ్రహీం, షేక్ సర్కార్, వడ్డాది నాగరాజు, షేక్ జానీ షరీఫ్, మల్లికా, అష్మా, కండూస్, సచివాలయ, మరియు పురపాలక సంఘ ఉద్యోగులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# కృత్తివెన్ను ఎం ఆర్ సి నందు ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమం



**కృత్తివెన్ను,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి మంగళవారం నాడు మండల స్థాయిలో ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమమును కృత్తివెన్ను ఎంఆర్సి నందు నిర్వహించారు 67 పాఠశాలలకు సంబంధించి ఒక్కొక్క పాఠశాల నుంచి ఒక ఉపాధ్యాయుడు మరియు పాఠశాల యాజమాన్యం కమిటీ మెంబర్ ఇలా ఇరువురు చొప్పున కార్యక్రమానికి హాజరయ్యారు ఈ సమావేశంలో పాఠశాల యాజమాన్య కమిటీ యొక్క బాధ్యతలు మరియు విధి విధానాలపై హాజరైనటువంటి సభ్యులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు బెజవాడ త్రిపుర సుందరి దేవి మరియు ఎస్ కే డి వి ప్రసాదరావు లు అధ్యక్షత వహించారు యు పురుషోత్తం సూరిబాబు పి నాగరాజు మరియు చైర్మన్ అయిన మోకా రామకృష్ణ తదితరులు ఈ కార్యక్రమానికి ఆర్పీలుగా వ్యవహరించారు హాజరైన సభ్యులందరికీ మాడ్యూల్స్ ను అందజేశారు పాఠశాలల యాజమాన్య కమిటీలపై చర్చించి పురోభివృద్ధి సాధించాల్సిన అంశాలపై దృష్టి సారించాలని మండల విద్యాశాఖ అధికారులు సూచించారు

# ప్రపంచ తెలుగు మహాసభలో రచయిత్రి డా.ఓలేటి ఉమాసరస్వతికి అభినందనలు



**మచిలీపట్నం,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** విజయవాడ లోని కె బి యన్ కళాశాలలో28.29వ తేదీలలోజరిగిన ఆరవ ప్రపంచ తెలుగు మహాసభలలో కవితా సమ్మేళనాకి డా.ఓలేటి ఉమాసర స్వతికి ఆహ్వానం అందినది.మహాసభలలోని డా.ఆశావాది ప్రకాశ రావు,ఎమ్వీయల్ పేరున ఉన్న మూడవసభలో మొదటి రోజున జరిగిన కవిసమ్మేళనంలో పాల్గొన్నారు. పద్మవిభూషణ్ పి జి టి వి రంగాచార్యులు అధ్యక్షత వహించిన ఈ సభలో కవయిత్రి, తెలుగు అధ్యాపకురాలు ఓలేటి ఉమాసరస్వతి సూర్యునిపై ఆలపించిన పద్యాలు సభికులను మెప్పించాయి. ప్రపంచ తెలుగు మహాసభలలో పాల్గొని పద్యకవిత చదివి సన్మానం పొందిన సందర్భంగా ఓలేటి ఉమాసరస్వతిని పురిటిగడ్డ హైస్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె బి యన్ శర్మ,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యాకమిటి ఛైర్మన్ పి.ప్రశాంతి అభినందించారు.

# నేతన్న లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి - మోదుమూడి



**పెడన,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** నేతన్నలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని సిపిఐ సీనియర్ నాయకులు మోదుమూడి రామారావు కోరారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ను స్థానిక సర్వోదయ సొసైటీ లో మంగళవారం ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ చేనేత పై జీఎస్టీ ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ఏపీ చేనేత కార్మికుల సంక్షేమ సంఘం అనేక ఉద్యమాలు చేసిందని అన్నారు. ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్రమాజి అధ్యక్షుడుకట్టాహేమ సుందర రావు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా నేతన్నలు రాతలు మాత్రం మారటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతను పరిరక్షించుకోవడానికి కార్మికులు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కార్మికులకు పని కల్పించే చేనేత సహకార సంఘాలు సంక్షోభంలో కూరుకుపోయాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేనేత కార్మికుల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు అయిందన్నారు. కూటమి నాయకులు చేనేత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఏపీ చేనేత కార్మిక సంఘం గత 16 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు కోదాటినారాయణరావు పెడన నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పేరిశెట్టి ఉమా కాంతారావు పెడన సిపిఐ కార్యదర్శి బూషం బాలసుబ్రమణ్యం,తుమ్మా చిన కొండయ్య,బళ్ళ గురునాథరావు కుర్మా విగ్నేశ్వర రావు పడవల కోటిలింగం బట్ట.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు

# లిడ్ క్యాప్ భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటాం

● లిడ్ క్యాప్ చైర్మన్ మాణిక్యాలరావు

● వెల్లటూరు లో లిడ్ క్యాప్ భూములు పరిశీలించిన పిల్లి మాణిక్యాలరావు



**జి.కొండూరు,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** లిడ్ క్యాప్ భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు వెల్లడించారు.ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం వెల్లటూరు గ్రామ పరిధిలోని లెదర్ పార్క్ స్థలాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లి మాణిక్యాలరావు మాట్లాడుతూ మఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో మాదిగలు,మరియు చర్మకారుల సంక్షేమం కోసం లెదర్ పార్కుల నిర్మాణం కోసం రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల భూములను కేటాయించారని తెలిపారు.2014- 19 సంవత్సరం వరకు లెదర్ పార్క్ ల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 100 కోట్ల రూపాయలు నిధులు కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. త్వరలో వెల్లటూరులో లెదర్ పార్క్ నిర్మాణం కోసం పనులు ప్రారంభించను న్నట్లు ఆయన తెలిపారు.వెల్లటూరు గ్రామంలో లెదర్ పార్కు నిర్మాణం కోసం తెదేపా ప్రభుత్వం 2003లో 18 ఎకరాలు భూములను కేటాయించగా వాటిలో జగనన్న కాలనీ నిర్మాణం జరిగిందన్నారు.మిగతా భూములు అన్యాక్రాంతమైనట్లు పేర్కొన్నారు. ఎవరైతే లిడ్ క్యాప్ భూములు ఆక్రమించారో సదరు స్వచ్ఛందంగా భూములను ప్రభుత్వానికి అప్పజెప్పా లని లేదంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పిల్లి మాణిక్యాలరావు హెచ్చరించారు. వెల్లటూరు గ్రామంలో లెదర్ పార్క్ నిర్మాణం కోసం రూ.5.50 కోట్లు సిద్ధంగా ఉన్నాయని చైర్మన్ స్పష్టం పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములను ఆయన నాయకులు కార్యకర్తలు ఆక్రమించుకున్నారని దీనివలన ఎంతోమంది బాధితులు రోడ్డు నపడ్డారని పిల్లి మాణిక్యాలరావు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ రిటైర్డ్ ఉద్యోగి చాట్ల వీరస్వామి , ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు బట్టపర్తి రాజు, తెదేపా నాయకులు పచ్చిగోళ్ళ బాలకృష్ణ , లిట్ క్యాప్ టెక్నికల్ ఆఫీసర్ కె.కృష్ణ జ్యోతి బాబు, పరసా రామయ్య,కోట దానియేలు తదితరులు పాల్గొన్నారు.

# 30వ తేదీన మండల స్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శన..

● కృష్ణాజిల్లా సైన్స్ అధికారి జాకీర్ అహ్మద్



**గుడివాడ,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** సోమవారం నాడు అనగా ఈ నెల 30 వ తేదీన మండల స్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శన ను నిర్వహించనున్నట్లు కృష్ణాజిల్లా సైన్స్ అధికారి మొహమ్మద్ జాకీర్ అహ్మద్ తెలిపారు. ఇందుకోసం విద్యార్థులను ప్రోత్సహించి మంచి వినూత్నమైన శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే పరిసరాలలో ఉన్న సమస్యలను అధిగమించే ప్రాజెక్టులను రూపొందించి ప్రదర్శించాలనీ సూచించారు. అలాగే ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు కూడ ఉపాధ్యాయుల కేటగిరీలో మంచి ప్రాజెక్టులతో పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ పోటీలు మూడు కేటగిరీల్లో ఉంటాయని అందులో ఒకటి ఇండివిద్యువల్ స్టూడెంట్ కేటగిరి రెండు గ్రూప్ స్టూడెంట్ కేటగిరి (ఇద్దరు పిల్లలతో) మూడు టీచర్ ఇండివిజువల్ కేటగిరి లలో జరుగుతాయని తెలిపారు. ఈ పోటీలకు ప్రభుత్వ పాఠశాలల్లోని 8,9,10 తరగతుల విద్యార్థులు మాత్రమే అర్హులు అన్నారు. చివరగా ఒక్కొక్క కేటగిరి నుండి అత్యుత్తమ 1 ప్రదర్శనను, ప్రతి మండలమునుండి జిల్లా స్థాయి పోటీకు పంపబడుతుందన్నారు. కావున మీ మీ మండల కేంద్రంలో నిర్వహించబడే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ అన్నారు. అలాగే మండల స్థాయిలో క్విజ్ పోటీలు కూడా నిర్వహించబడతాయని.. ఈ పోటీలలో 8, 9, 10 తరగతిలో విద్యార్థుల మాత్రమే పాల్గొనాలని, మొదటి స్థానం వారిని జిల్లా స్థాయికి పంపబడుతుందన్నారు.

# ఎమ్మెల్యే రామును.. మర్యాదపూర్వకంగా కలిసిన డిఎంహెచ్ఓ శర్మిష్ట



**గుడివాడ,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా వైద్య అధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన డాక్టర్ శర్మిష్ట మంగళవారం ఉదయం ప్రజా వేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాముని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో మరిన్ని వైద్య సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మెడికల్ అధికారి డాక్టర్ శర్మిష్ఠతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. కూటమి ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించడంలో అధికారులు చేసే కృషిలో తన భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందని ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ తో ఎమ్మెల్యే రాము అన్నారు. గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ల్లో మరిన్ని వైద్య సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు.

# నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



**జి.కొండూరు,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు అంకెమ్ సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి)రూపొందించిన నూతన ఆంగ్ల సంవత్సరం 2025 క్యాలెండర్ ను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఆవిష్కరించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ని టీడీపీ నాయకులు మంగళవారం ప్రత్యేకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన ఏడాదిలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్ఎస్ పాయింటును తనిఖీ చేసిన ఆర్డిఓ మాధురి



**విస్సన్నపేట,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని ఎంఎల్ఎస్ పాయింటును తిరువూరు ఆర్ డి ఓ మాధురి పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ ప్రకారం ప్రతి బస్తా ను ఆమె లెక్కించారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి పాల్గొన్నారు.


# ప్రకటన

ఇందు మూలముగా సమస్త జనులకి తెలియజేయునది ఏమనగా.... Darla Ashok గారు రిజిస్టర్డ్ హక్కు విడుదల దస్తావేజు నెం. 2393/2013రు, తేదీ 28/03/2013 న,ది కృష్ణా డిస్ట్రిక్ట్ , మచిలీపట్నం ,రాజుపేట , మునిసిపల్ వార్డ్ 4, డోర్ నెం. 4/872-1 రు లో చ.గ.166ల స్థలంలోని ఇల్లు సంక్రమించినది. కావున Darla Ashok గారు అట్టి ఆస్తిని Repco Home Finance Ltd సంస్థలో హెూమ్ లోన్ కోసం దరఖాస్తు చేసుకొని ఉన్నారు . కావున అట్టి ఆస్తిపై ఎవరికైననూ ఏ విధమైన అభ్యంతరములు ఉన్నా లేక కోర్ట్ తగాదాలు ఉన్నా అట్టి వారు ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజుల లోపు చట్టపరమైన దస్తావేజులతో మా ఆఫీస్ కి వచ్చి లిఖితపూర్వకంగా అభ్యర్ధనలను సకాలములో తెలపగలరు. సకాలంలో అభ్యర్ధనలు రానిచో. అట్టి ఆస్తిని Darla Ashok గార్కి సక్రమమైన పద్ధతిలో తనకి సంక్రమించినది అని నమ్మి Repco మచిలీపట్నం వారు తమ నియమ నిబంధనలు ప్రకారం Darla Ashok గారి ఆస్థి ని మరియు దస్తావేజుని కుదవ పెట్టుకొని అప్పు మంజూరు చేయుటకు నిర్ణయం తీసుకోగలరు.


Repco Home Finance Ltd, Machilipatanam
Branch with permission
**Pothula Murali Krishna**
Advocate
Do.No. 19/465, Sarcar Thota, Machilipatanam.
**Cell : 9392912347.**






































































Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188